SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో వర్ణించిన చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

303961

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO



ఉదయం *** విజయవాడ శనివారం 5-2-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 301 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ ట్యాక్స్ 2 పైసలు మొత్తం 18 పైసలు

సంస్కరణల అమలుకు దేశంలో తగిన వాతావరణం సృష్టించాలి

ఢిల్లీ తిరిగి వెడుతూ ప్రధాని ఉద్బోధ

రాష్ట్రంలో పర్యటన జయప్రదం: కాంగ్రెసు పార్టీకి అఖండ విజయం చేకూరగలదని ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: రాష్ట్ర శాసనసభలకు జరుగబోయే ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పక్షం అఖండ విజయాన్ని సాధించగలదనే నమ్మకం గట్టిదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆంధ్రప్రదేశ్ పర్యటన సమాప్తి అనంతరం హైదరాబాద్ విమానాశ్రయంలో గమనించినప్పుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో బాటు కడప, తిరుపతి పట్టణాలను దర్శించాక విమానంలో కడపనుంచి హైదరాబాదుకు మధ్యాహ్నం 12-45 గంటలకు వచ్చారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసన మండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి, మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, అధికారులు, అనధికారులు విమానాశ్రయానికి స్వాగతం ఇచ్చారు.

ప్రధాన మంత్రిని పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు, వారు ఇచ్చిన సమాధానాలు ఈ దిగువ పొందుపరుస్తున్నాము. ప్రధాన మంత్రి పత్రికా ప్రతినిధులతో సమావేశమైనట్లు విడిది చేసే విమానాశ్రయంలోనే గదిలో మాట్లాడారు. ఆమెకు కొంత శ్రమత్వం చేసినందువల్ల గాత్రం తక్కువ స్థాయిలో ఉండి ఆమె చిన్నగా మొదట్లో మాట్లాడి, ముఖ్యమంత్రి చేత ఆ మాటలు మరల పలికించారు. ప్రధాన మంత్రి మాటలుగా ఆంధ్రప్రదేశ్ పర్యటన గూర్చి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇలా చెప్పారు: మా పర్యటన జయప్రదమై, ఉత్తేజకరమై ప్రయోజనకరమైనదిగా అయింది. మేము ఎక్కడికి వెళ్లినా లక్షలాది ప్రజానీకం సభలకు వచ్చారు. వారు ఇచ్చిన స్వాగతం అమోఘమైనది. పత్రికా ప్రతినిధులు వచ్చినట్లే ప్రజలు అఖండ స్వాగతం ఇచ్చారు. కేంద్రంలో వలెనే రాష్ట్రాలలో కూడా పటిష్టమైన ప్రభుత్వాలు ఏర్పడాలి అనేదే మా నందేశ సారాంశం.

హిన్దీలోనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వ ప్రారంభించిన ప్రధాన మంత్రి పాము పాము గాత్రస్థాయి పెంచారు.

ప్రశ్న: శ్రీనివాసుని సన్నిధిని తిరుపతి కొండపై మీ మనస్సు ఎట్లా ఉన్నది?

ప్రధానమంత్రి: ఆయన దయవల్ల నన్నిధైన పరమాత్ముడు. ఆయన సన్నిధి ప్రసన్నంగానే ఉన్నది.

ప్రశ్న: ప్రస్తుతం ఉన్నవారిని కొందరిని మార్చడంలో ఉద్దేశ్యం విధానాలను ఇంకా బాగా అమలు జరపడానికి పూనుకునేవారిని తీసుకురావడానికేనా?

సమాధానం: విధానాల అమలు ఎప్పుడూ సమస్య కాదు. అయితే విధానాల అమలులో ఇతోధికమైన కృషి జరగాలి.

ప్రశ్న: భావి సంస్కరణల అమలులో జాప్యం జరుగుతుందా లేదా?

సమాధానం: అన్ని రాష్ట్రాలలోనూ పరమాత్ముడు. అయిన సన్నిధి ప్రసన్నంగానే ఉన్నది.

ప్రశ్న: ప్రస్తుతం ఉన్నవారిని కొందరిని మార్చడంలో ఉద్దేశ్యం విధానాలను ఇంకా బాగా అమలు జరపడానికి పూనుకునేవారిని తీసుకురావడానికేనా?

సమాధానం: విధానాల అమలు ఎప్పుడూ సమస్య కాదు. అయితే విధానాల అమలులో ఇతోధికమైన కృషి జరగాలి.

ప్రశ్న: భావి సంస్కరణల అమలులో జాప్యం జరుగుతుందా లేదా?

సమాధానం: అన్ని రాష్ట్రాలలోనూ

(వెనుక 4 వ పేజీలో)

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక: తెలంగాణా వ్యవహారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ప్రధాన మంత్రి అష్టసూత్ర ప్రణాళికను ఉదహరించాలా లేక పూర్వ ప్రజాసమితి షడ్సూత్ర పథకం పొందుపరచబడాలా? ఈ ప్రశ్నకు ఇవ్వాళ విమానాశ్రయంలో ప్రధాన మంత్రిగాని, ముఖ్యమంత్రిగాని స్పష్టంగా సమాధానం ఇవ్వలేదు.

ప్రధానమంత్రి తెలంగాణా అభివృద్ధికి ప్రవచించిన అష్టసూత్ర ప్రణాళిక ఉండగా, పూర్వ ప్రజాసమితివారు పట్టుబడుతున్నట్లు షడ్సూత్ర పథకం రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ఎందుకు ప్రస్తావించబడాలి అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. ముఖ్యమంత్రి మాత్రం స్పష్టంగా సమాధానం ఇవ్వక, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆ వ్యవహారాన్ని తేలుస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి మాటనే ఆమె మాటను అందుకుని "నేను చెప్పేశాక చెప్పనుకదా. ఇక్కడ జరిగిన అభివృద్ధిని గూర్చిన కృషి, ముందు ఏమి చేసేది అన్నీ ప్రజలకు అర్థమౌతూ లేకుండా చెబుతున్నాను కదా. మీరు నా సమాధానంతో తృప్తిపడాలి." అన్నారు.

దేనికి ప్రాధాన్యం ఇవ్వాలన్న ప్రశ్నకు ప్రధాన మంత్రి ప్రజలకు తృప్తికలిగించడం ప్రధానంకదాలా అన్నారు. రాష్ట్రంలో నాయకత్వం మారినందున తెలంగాణా ప్రాంతంలో ప్రజలకు తృప్తికలిగిందని ప్రధానమంత్రి తృప్తిపడ్డారా? అని అడిగిన ప్రశ్నకు ప్రధాన మంత్రి పత్రికల వారే దానికి సమాధానం చెప్పాలన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు పక్షానికి వచ్చినటువంటి అఖండ విజయం రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో కూడా లభిస్తుందని ఆశిస్తున్నారా? అన్న ప్రశ్నకు ప్రధాన మంత్రి అవును అని చెబుతూ ఆటువంటి మంచి మాటతో సమావేశాన్ని ఉపసంహరిద్దామని ముచ్చటగా చెప్పారు.

—:o:—

ఉక్కు పరిశ్రమకు పెట్టుబడులు

ప్రణాళికా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: ప్రస్తుత పనరులు ఇబ్బందులు వెలకొన్నప్పటికీ ఉక్కు పరిశ్రమకు పెట్టుబడులు కొనసాగవలసి వున్నదని ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

భారత లోహ సంస్థ రజతోత్సవ సభకు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేస్తూ భోకారో, విశాఖపట్నం, సేలం, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలకు భారీపెట్టుబడులు అవసరమన్న మాట వాస్తవమని అన్నారు. అయితే ఉక్కు పరిశ్రమ విస్తరించనిచో దేశం పారిశ్రామిక ప్రగతి వందగించడం తక్కిన విదేశాలనుంచి దిగుమతి చేసుకొనేందుకు విదేశీమారక ద్రవ్యం అధికంగా ఖర్చు పెట్టవలసి రావడం జరుగుతుందని ఆయన అన్నారు. కనీసం రానున్న కొన్నిసంవత్సరాలవరకు ఉక్కు దిగుమతులపై భారత్ ఆధారపడక తప్పదని మంత్రి అన్నారు.

—:o:—

రాష్ట్రపతి ఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: కేరళలో అయిదు రోజుల పర్యటనానంతరం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి మధ్యాహ్నం రాజధానికి తిరిగి వచ్చారు.

టెలివిజన్ సెట్ల దిగుమతిపై నిషేధాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: విదేశాలనుంచి వచ్చే వ్యక్తులు తమ వ్యక్తిగత సామాన్ల కింద సుంకం చెల్లించి టెలివిజన్ సెట్లు తెచ్చుకొనడానికి ఇచ్చిన మినహాయింపును కేంద్ర ప్రభుత్వం నేడు ఉపసంహరించింది.

విదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటన జారీ చేస్తూ, ఇప్పుడు అమలులోనుంన్న మూడు మాసాలకు పైగా విదేశాలలో వుండి ఢిల్లీ టెలివిజన్ కేంద్రం పరిధిలోకి వచ్చే ప్రాంతాలవారికిమాత్రం వర్తిస్తుందనితెలిపింది.



బంగ్లాదేశ్ కువిమానాలు రష్యానుంచి సరఫరా

ఢాకా, ఫిబ్రవరి 4: బంగ్లాదేశ్ అంతరంగిక, అంతర్జాతీయ విమాన సర్వీసుల నిర్వహణకు విమానాలను సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది.

ఈ విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రదించడానికి రష్యానుంచి ఒక ప్రతినిధి వర్గం బంగ్లాదేశ్ పునరావాస శాఖామంత్రి శ్రీ కమరుజ్జమాన్‌ను నేడు సోవియట్ దౌత్య వ్యవహర్త శ్రీ వాలెన్‌టిన్ ఎఫ్. కిసెలెవ్ కలిసి కొన్నిప్పుడు ఈ విషయాన్ని తెలియజేశారు.

ఉచితంగా 13 వేల టన్నుల బియ్యం సరఫరా

బంగ్లాదేశ్ ప్రజలకు 13 వేల టన్నుల బియ్యాన్ని బహుమతిగా ఇవ్వడానికి రష్యా సంసిద్ధతను వ్యక్తం చేసింది. దీనిలో తొలిభాగం విటంగాంగ్‌కు వారం రోజులలో చేరుతుంది. గత ఏడాది మార్చి 25 తర్వాత భారత దేశానికి పారిపోయిన శరణార్థులకోసం మరో 13 వేల టన్నుల బియ్యాన్ని కూడా రష్యా ఇస్తుంది.

బంగ్లాదేశ్‌కు సహాయం చేయటం పట్ల సోవియట్ యూనియన్ చూపుతున్న ఆసక్తికి శ్రీ కమరుజ్జమాన్ హర్షం తెలిపారు.

బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఇజ్రేల్ సహా అసెంబ్లీ ఎన్నికలలో మరి 9 దేశాలచే బంగ్లాదేశ్ గుర్తింపు తొలిఘట్టం పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: గణ ప్రజాతంత్ర బంగ్లాదేశ్‌ను బ్రిటన్, పశ్చిమ జర్మనీ, నార్వే, స్వీడన్ డెన్మార్క్, ఫిన్‌లండ్, ఆస్ట్రియా, ఇజ్రేల్ బల్గేరియా అధికారపూర్వకంగా గుర్తించినట్లు ఆయా దేశాల రాజధానులలో ప్రకటనలు వెలువడ్డాయి. అతిత్వరలో తాము కూడా అటువంటి చర్య తీసుకొనునట్లు నెదర్లాండ్స్ ప్రభుత్వం ది హేగ్‌లో అధికారికంగా ప్రకటించింది.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి సర్ అలెక్ డగ్లస్‌హోమ్ ఆసియాదేశాల పర్యటనకు మరి కొద్దీ గంటలలో బయలుదేరుతూ తన బంగ్లాదేశ్‌ను బ్రిటన్ గుర్తించినట్లు కామన్స్ సభలో ఆయన ప్రకటన చేశారు. సర్ అలెక్ నేడు లండన్‌లోని బంగ్లా దేశ్ రాయబార కార్యాలయం అధినేత శ్రీ రిజవుల్ కరీంను కలుసుకుంటారు.

హితోపదేశం

ఉపఖండంలోని ఇతర దేశాలతో శాంతి, సత్సంబంధాలను పెంపొందించుకోవడానికి బంగ్లాదేశ్ శాయశక్తులా కృషి చేయగలదని ఆశిస్తున్నామని బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ నేడు పేర్కొన్నారు. ఈ కృషిలో బంగ్లాదేశ్‌కు తమ ప్రభుత్వం గట్టి మద్దతు నివ్వగలదని ఆయన బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్‌రహమాన్‌కు హామీ ఇచ్చారు.

బంగ్లాదేశ్‌ను బ్రిటన్ గుర్తించినట్లు తెలుపుతూ షేక్ ముజిబుర్‌రహమాన్‌కు పంపిన సందేశంలో ఆయన ఈ విషయం తెలిపారు.

ఇజ్రేల్, ఆస్ట్రియాల గుర్తింపు

కొత్త దేశమైన బంగ్లాదేశ్‌ను తాము గుర్తించినట్లు ఇజ్రేల్, ఆస్ట్రియాలు కూడా నేడు ప్రకటించినవి.

ఫిన్‌లండ్ గుర్తింపు

బంగ్లాదేశ్‌ను నేడు ఫిన్‌లండ్ గుర్తించిందని హెల్సింకీ నుంచి తెలియ వచ్చింది.

గత నెల మూత్రప్రాయంగా పై మేరకు నిర్ణయం జరిగింది. నేడు జరిగిన ఫిన్లండ్ మంత్రివర్గ సమావేశంలో లాంఛనపూర్వక నిర్ణయం జరిగింది.

స్వీడన్ గుర్తింపు

బంగ్లాదేశ్‌ను అధికారికంగా గుర్తిస్తున్నట్లు స్వీడన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

డెన్మార్క్ గుర్తింపు

బంగ్లాదేశ్ రిపబ్లిక్‌ను డెన్మార్క్ అధికారికంగా గుర్తించిందని డెన్మార్క్ విదేశాంగశాఖ నేడు కోపెన్‌హాగన్‌లో ప్రకటించింది.

ఈ పరిణామంపట్ల బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్‌కు అభినందనలు తెలుపుతూ డెన్మార్క్ ప్రధాని జెన్స్‌నోట్రోగ్ టెలిగ్రాం పంపినట్లు ఆ ప్రకటనలో తెలియజేయబడింది.

నార్వే గుర్తింపు

బంగ్లాదేశ్‌ను స్వతంత్ర, సార్వభౌమత్వ రాష్ట్రంగా

(వెనుక 5 వ పేజీలో)

జర్మన్ నౌకనుంచి తప్పించుకున్న 16 మంది తూర్పు బెంగాలీలు

కొచ్చిన్ వద్ద పోలీస్ అధికారులచే నిర్బంధం

కొచిన్, ఫిబ్రవరి 4: పశ్చిమజర్మనీ వాణిజ్య నౌక ఫియర్స్-ఫెల్స్ సిబ్బందిలోని 16 మంది వ్యక్తులు నేటి వెళ్లవారు జామున నౌక నుంచి తప్పించుకొని పోయారు. వీరు బెంగాలీలుగా చెప్పుకుంటున్నారు. పోలీసులు వీరిని నిర్బంధంలోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరిని పాకిస్తానీయులుగా భావించి నిర్బంధంలోకి తీసుకోవడం జరిగినట్లు సీనియర్ పోలీసు అధికారి ఒకరు పి. టి. ఐ విలేకరికి చెప్పారు.

ఢిల్లీలోని అధికారులతో కూడా ఈ విషయమై సంప్రతించడం జరుగుతుంది.

నలుగు రోజుల క్రితం ఈ నౌక కొలంబో నుంచి ఇక్కడకు వచ్చిన తర్వాత ఈ తూర్పు బెంగాలీలుగా చెప్పుకొంటున్న ఈ 16 మంది తమను స్వస్థలానికి పంపవలసిందిగా కోరుతూ ఇక్కడ ఆశ్రయం కోరారు.

తూర్పుబెంగాల్ పాకిస్తాన్‌లో అంతర్భాగంగా వున్న సమయంలో 13 మాసాల క్రితం పాకిస్తాన్ పౌరులుగా తాము ఈ నౌక సిబ్బందిలో చేరామని వీరు జిల్లా అధికారులకు వివరించిన ఒక దరఖాస్తులో కోరారు. ఇప్పుడు బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా రూపొందిన తర్వాత తాము తమ దేశానికి వెళ్లి పోగోరుతున్నామని వారన్నారు.

నౌక కొచ్చిన్, నౌక సిబ్బంది లోని మరి 28 పశ్చిమ పాకిస్తానీయులు తూర్పు బెంగాలీలను హింసలకు గురి చేస్తున్నారని, తాము తప్పించుకొనకుండా నిరోధిస్తున్నారని కూడా వారు ఆరోపించారు.

ఈ నౌక రేపు పశ్చిమ జర్మనీ వెళ్లనున్నది.

వెంకటేశ్వర స్వామిపై ప్రధాని భక్తితాత్పర్యాలు

— రెండుసార్లు స్వామివారి దర్శనం

తిరుపతి, ఫిబ్రవరి 4: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి, ఈ ఉదయం కూడా శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని అర్చించారు.

2800 అడుగుల ఎత్తున ఉన్న తిరుమల దేవాలయాన్ని శ్రీమతి గాంధి సందర్శించడం ఇది మూడవసారి. తిరుపతిలో నిన్న తమ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 22 కిలోమీటర్లు ఘాట్‌రోడ్డు మీదుగా తిరుమల దేవాలయం చేరుకున్నారు.

కొద్దిసేపు గెస్ట్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకున్న అనంతరం ప్రధానమంత్రి దేవాలయానికి వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

శ్రీమతి గాంధి ఈ వేళ తల్లవారుజామున కూడా దేవాలయానికి వెళ్లి శ్రద్ధా భక్తులతో సుప్రభాతం విన్నారు. స్వామి వారి లఘుపీఠాన్ని దిలకించి, ఆశీర్వచనం విన్నారు.

ప్రధానమంత్రి ఆలయానికి ప్రదక్షిణం చేసి, హుండీలో కానుకలు వేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి గాంధి వెంట ఉన్నారు.

ప్రత్యేక రైలు బండిలో కడప వెళ్లేందుకు రేణిగుంటకు వస్తూ తిరుచానూర్ దేవాలయాన్ని సందర్శించారు.

రేణిగుంట రైల్వే స్టేషన్‌లో దక్షిణ రైల్వే ఉద్యోగులు శ్రీమతి గాంధికి ఒక వెండికిరీటం, వెండి ఖడ్గం బహూకరించారు. పాకిస్తాన్‌తో ఇటీవల వచ్చిన యుద్ధంలో దేశానికి విజయం సాధించి పెట్టినందుకు ప్రశంసా సూచనగా వారు ఈ కానుకలు సమర్పించారు.

ఆలయంవద్ద బందోబస్తు

శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వచ్చినప్పుడు ఆలయం పద్ద భద్రత ఏర్పాట్లు పటిష్టం చేయబడ్డాయి.

శ్రీమతి గాంధి ఏంటో యిబ్బంది లేకుండా దైవదర్శనం చేసుకునే అవకాశం కలిగించే నిమిత్తం నేటి ఉదయం, నిన్నటి రాత్రి యాత్రికులను నాలుగు గంటల పాటు ఆలయానికి దూరంగా వుంచడం జరిగింది.

ప్రధాని పర్యటన కార్యక్రమం వార్తలు సంపంధి విలేకరులను కూడా మినహాయించడం జరిగింది.

భారత్‌కు బియ్యం: థాయ్‌లాండ్ సంసిద్ధత

బాంగ్‌కాక్, ఫిబ్రవరి 4: భారత దేశానికి సుమారు 140 వేల టన్నుల బియ్యాలమ్మడానికి థాయ్‌లాండ్ ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేసింది. వీటిలో నాలుగవ వంతు ఉప్పుడు బియ్యం. ఈ బియ్యం ధర టన్ను 33 పౌండ్లింగ్ పౌనులు (రు. 634).

రాష్ట్రంలో చెదురుగా నామినేషన్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఆయా నియోజకవర్గాల నుండి వచ్చే ఎన్నికలలో పోటీ చేయడానికి నిన్న అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేసిన వారికి సంబంధించి ఎన్నికల ప్రధాన ఉద్యోగి కార్యాలయానికి ఈ మధ్యాహ్నం వరకు తుది సమాచారం అందింది.

నిన్న అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేసిన వారి పేర్లు:

అనిరుద్ధనగర్: శ్రీ డి. వి. ఎస్. ఎన్. మూర్తి (హరేరాం పార్టీ)

ఇబ్రహీం పట్నం: పాష్మత్‌అలీఖాన్ (అభ్యర్థి), పాండురంగారెడ్డి.

పరకాల: డాక్టర్ తోపల్లె పూర్ణనారాయణ మూర్తి (ప్రస్తుత శాసన సభ్యుడు).

విజయవాడ: శ్రీ ఎ. ఎస్. పోసెట్టి.

విజయవాడ (పశ్చిమం): శ్రీ తమ్మిన పోతరాజు.

సంతమాగులపాడు: శ్రీ మింటర క్రూర సేనుడు (స్వతంత్రాభ్యర్థి)

రేపల్లె: శ్రీ రావూరి వరప్రసాదరావు.

పాల్వంచ: షేక్‌బాబిబుల్లా.

తాళ్లపల్లి: ఉలవకూరి అప్పారావు.

కావులేరు: శ్రీ ఇన్నగారి రంగనాథం నాయుడు.

హరిశ్చంద్రపురం: శ్రీ కింజరపు వెంకట రాములు.

6న భారత్-బంగ్లా ప్రధానుల సమావేశం

ఉభయ దేశాల భవిష్య సంబంధాల సరళిపై శ్రీమతి గాంధి, ముజిబుర్ రెహ్మాన్ చర్చించే సూచన

కలకత్తా, ఫిబ్రవరి 4: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రహమాన్ ఆదివారంనాడు ఇక్కడకు అధికారపూర్వకంగా వచ్చినప్పుడు భారత్ బంగ్లాదేశ్ భవిష్య సంబంధాల సరళినిగురించి ఆయనకు భారతప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి మధ్య ఏలాంటి అరమరికలు లేకుండా విస్తృతమైన చర్చలు జరుగగలవని భావించబడుతున్నది.

ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 10.30 గం. లకు షేక్ యిక్కడకు వస్తారు. ఆయనను కలుసుకొనడానికి శ్రీమతి గాంధి అంతకు పదినిముషాల ముందుగా యిక్కడకు చేరుకుంటారు.

షేక్ ముజిబుర్ రెహమాన్ యిక్కడ 45 గంటలు వుంటారు. ఉభయ ప్రధానులు చర్చించే ప్రధానాంశాలలో బంగ్లాదేశ్ నుండి భారతసేనల ఉపసంహరణ ఒకటి.

పశ్చిమ పాకిస్తాన్ సేనలు ఆయా యుద్ధాలైన బంగ్లాప్రజానీకంపై సాగించిన దారుణ హత్యాకాండ వివరాలు రోజురోజుకు అధికాధికంగా తెలియ వస్తున్నాయి. ఈ సందర్భంగా ఉభయ ప్రాంతాల ఏకీకరణపై శ్రీ భుట్టో దురాశ పై ఉభయప్రధానులు ఒకరి అభిప్రాయాలు మరొకరికి తెలియచెప్పుకోగలరని భావించబడుతున్నది.

17 మంది సభ్యులు ఉండగల షేక్ ప్రతినిధి వర్గంలో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుస్‌సమద్‌ఆజాద్, ఆయన జ్యేష్ఠపుత్రుడు సుజర్‌కమల్ (ముక్తివాహినిలో

మిగతా 5 వ పేజీలో

భారత్ సహాయం పట్ల కృతజ్ఞతతెలుపుతూ బహిరంగ ప్రకటనలు చేసి వున్నారు.

పశ్చిమ పాకిస్తాన్ సేనలు అమాయకులైన బంగ్లాప్రజానీకంపై సాగించిన దారుణ హత్యాకాండ వివరాలు రోజురోజుకు అధికాధికంగా తెలియ వస్తున్నాయి. ఈ సందర్భంగా ఉభయ ప్రాంతాల ఏకీకరణపై శ్రీ భుట్టో దురాశ పై ఉభయప్రధానులు ఒకరి అభిప్రాయాలు మరొకరికి తెలియచెప్పుకోగలరని భావించబడుతున్నది.

17 మంది సభ్యులు ఉండగల షేక్ ప్రతినిధి వర్గంలో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుస్‌సమద్‌ఆజాద్, ఆయన జ్యేష్ఠపుత్రుడు సుజర్‌కమల్ (ముక్తివాహినిలో

మిగతా 5 వ పేజీలో

ప్రతినిధులను ఎన్నుకోవలసినదిగా ఐదు రాష్ట్రాల గవర్నర్ల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: రాష్ట్ర శాసన సభలకు తమ తమ నియోజకవర్గాలనుండి ప్రతినిధులను ఎన్నుకోవలసిందని కోరుతూ ఐదు రాష్ట్రాల గవర్నర్లు, రెండుకేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు నేడు ప్రకటనలు జారీ చేయడంతో శాసనసభ ఎన్నికలకు తొలి ఘట్టం పూర్తయింది.

ఈ పశ్చిమ బెంగాల్, పంజాబ్, హర్యానా, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల గవర్నర్లు, డయ్యూ, డామన్, గోవా, ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు నేడు ఈ ప్రకటనలు జారీ చేశారు. అయితే ఢిల్లీలో శాసన సభలేదు. ఇక్కడ మెట్రోపాలిటన్ కౌన్సిలుకు 56 మంది సభ్యులను ఎన్నుకుంటారు.

నేడు ప్రకటనలు జారీ అయిన అన్ని ప్రాంతాలలోను పోలింగు ఒక్కరోజులో పూర్తి అవుతుంది. మేఘాలయకు మార్చి 9 వ, మిగతా ప్రాంతాలకు మార్చి 11 వ ఎన్నికలు జరుగుతాయి.

ఈ ప్రకటనలతోపాటు, ఈ ప్రాంతాల ప్రభుత్వ గెజెట్‌లలో ఎన్నికలకు నామినేషన్ కార్యక్రమాన్ని ప్రచురించారు.

దీని ప్రకారం నామినేషన్‌లు దాఖలుచేయడానికి ఆఖరులేది ఫిబ్రవరి 11, పరిశీలన మరునాడు, ఉపసంహరణకు ఆఖరు తేది ఫిబ్రవరి 14.

ఈ ప్రాంతాలలో మొత్తం 671 నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో షెడ్యూల్డ్ తెగలకు 99 స్థానాలు, షెడ్యూల్డ్ తెగలకు 85 స్థానాలు కేటాయించారు.

గోవా, డయ్యూ, డామన్ కేంద్ర పాలిత ప్రాంతంలో 30 నియోజక వర్గాలు, ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో 56 నియోజక వర్గాలు ఉన్నాయి. మిగిలిన వాటిలో పశ్చిమ బెంగాల్‌లో 280, పంజాబ్‌లో 104, హర్యానాలో 81, మేఘాలయలో 60, త్రిపురలో 60 నియోజక వర్గాలు ఉన్నాయి.

11 రాష్ట్రాలలోని రెండువేల నియోజక వర్గాలకు సభ్యులను ఎన్నుకోవలసినదిగా గత మంగళవారంనాడు గవర్నర్లు కోరారు. ఈ రాష్ట్రాలలో అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేయడం అప్పుడే ప్రారంభించారు. ఈ రాష్ట్రాలలో పోలింగు ఒకరోజు మించి జరుగుతుంది.

దేశంలోని 21 రాష్ట్రాలలో మొత్తం 3225 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. వీటిలో 16 రాష్ట్రాలలోని 2641 నియోజక వర్గాలలో వచ్చే మార్చిలో ఎన్నికలు జరుగుతున్నాయి.

అమృతా థియేటర్స్ వారి
చెల్లెలి కాపురం
విజయవాడ
రోటరీ ఆడిటోరియంలో
6-2-72 సాయంతం 5 గం లకు జరుపబడు
డాన్స్ పోటీల రికార్డులు
శాస్త్రీయ సంగీతమునకు
సంబంధించినవి మాత్రమే అయి ఉండవలెను.
విజయవాడ ఫిలిం ఫ్రెండ్స్ అసోషియేషన్

రేడియో మెకానిక్

10 సం. అనుభవము కలిగి Govt. regd. Authorisation పొందిన కాలేజి రేడియోమెకానిక్ కోర్సుకు 20 సీటులు మాత్రమే J.bs Gurantee. వారమునకు 1 రు. ఎంగేజ్ గాని లేక స్టాంపులు గాని పంపుము.
B.T.&T.T College, Guntur—4.

హోమియోపతి వైద్యము

హోమియోపతి వైద్య విధానమునై తెలుగులో సమర్థవంతమైన సోర్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
27—1—24, ఏలూరురోడ్, గవర్నరుపేట, విజయవాడ—2.

రిజిస్ట్రేషన్

టైపురైటర్లు, పేటెంట్లు, డిజైనులు ఆల్ ఇండియా ట్రేడ్‌మార్కులు, కంపెనీ రిజిస్ట్రేషన్ బుక్స్—పాలు — గవర్నమెంటు బ్యాలెట్ బుక్స్ తయారుచేయబడును. వివరములకు 1 రు. ఎంగేజ్ గాని లేక స్టాంపులు గాని పంపుము.
S. R. Swami Co., Trade Mark Agents, 96—A, Mount Road, Teynampet, Madras—18. Phone: 443629.

కోర్టు కాపీలు

కోర్టు కాపీలు, మద్రాస్ అడా నెం. 5288/71
బాలిరెడ్డి, ప్రొ. రామన్ మెటలోగ్రాఫర్స్. ప్రతిభావతి, కె. ఎస్. నారాయణ 16—1—56 మెయిన్‌రోడ్, విజయవాడ—2.

రు. 250/— లను ఇలర్బులతోరాబట్టుకొనుటకై హిందూలు చేసిన పైదావాలాలు తీర్మానం నిమిత్తం మద్రాస్ స్మాల్‌కాజెస్ III జడ్జి కోర్టునందు 24—2—72 ఉ. 11 గంటలకు జరుగునని వివరణనిచ్చియుండును. ప్రతివాది హాజరు అయి ఎక్సిపార్టీ డిక్రీ యివ్వబడును.
హిమ్మత్‌మల్ మర్డియ, పాదిపరవు అడ్వకేటు, మద్రాసు—1.

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

25 వ డ్రా
రోజు వారి డ్రా పతితములు
డ్రా తేది: 1—2—1972
1 వ బహుమతి రు. 2,000/—
K 050457
రు. 500 వంతు 9 బహుమతులు
A 534279 B 519453 C 892168
D 172759 E 716074 F 791968
G 175374 H 791638 J 075929
డైరెక్టర్, స్టేట్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

వేలం అమ్మకములు

మెకానికల్ స్టోర్సు డిపో, ఆలోవురం (నెల్లూరు జిల్లా) నందు తేది 9—2—72 ఉ. 9 గంటలకున్ను, ఇంజనీరింగ్ & మెకానికల్ స్టోర్సు డిపోస్, గోల్డన్ రాక్‌నందు తేది 16—2—72 ఉ. 9 గంటలకున్ను, జనరల్ స్టోర్సు డిపో, దక్షిణరైల్వే, పెరంబూరునందు 14—2—72 మరియు 28—2—72 తేదీలలో ఉ. 9 గంటలకున్ను— మెల్టింగ్ & వెల్డింగ్ స్క్రాప్, లోకో బాయిలర్లు, పిట్ నెట్టు, ఖాళీ పీపాలు, బిడ్డి గర్డర్లు మరియు కైరాలు చంద్రమణి & కంపెనీ, మద్రాసు—1 (ఫోన్: 21276) వారిచే బహిరంగ వేలములో విక్రయింపబడును.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ శాఖ
(నీటి పారుదల శాఖ)
మూసీరివర్ డివిజను ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిల్, నెల్లూరు
టిట్ టెండరు నోటీసు నం. 30/71—72
కాంట్రాక్టు పద్ధతి:— కె. టు.
పిలువబడిన టెండర్లు I, II మరియు III తరగతులలో (జి. వో. నం 1077 పి. డబ్ల్యు. డి. తేది 10—7—67 ప్రకారం) రిజిస్టర్ అయిన కాంట్రాక్టర్ల వద్ద నుండియు మరియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థల నుండియు ఈ దిగువ కమతరచిన పనికి గాను నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీరు (పిటిపారుదల శాఖ) నెల్లూరు వారిచే తే 19—2—72 దిన సాయంకాలం 4 గంటలవరకు తీసుకోబడును. అదే రోజున సాయంకాలము గం. 4—30 వి. ఇక్కడ తెరువబడును.

వరుస క్రమము	పని పేరు	టెండరు ఫారము ఖరీదు	టెండరు దరావతు రుసుము	పనిని పూర్తి చేయవలసిన కాలము
1	2	3	4	5
1.	కడప జిల్లా—బద్వేలు తాలూకా—మదేరు రిజర్వాయరు వాగు పొర్లనుము మూసివేయుట—కొరవ పని)	రు. పై. 20—60	రు. 3,100/—	9 నెలలు

1. టెండరు షెడ్యూళ్లకుగాను దరఖాస్తులు తీసుకొను ఆఖరు తేది 16—2—72. ఆ తేదీకి పైబడి యిచ్చినటువంటి దరఖాస్తులు సాధారణముగా అనుమతించబడవు.
2. టెండరు డాక్యుమెంట్లు — సూపరింటెండింగ్ యింజనీరువారి కార్యాలయములో తేది 14—2—72 నుండి కార్యాలయము పనిచేయు కాలములో పొందవచ్చును. (కార్యాలయము పనిచేయు కాలము ఉదయం గం. 10—30 వి. నుండి సాయంకాలం 5 గం. వరకు.)
3. చీఫ్ ఇంజనీరువారి దగ్గర రు. 50,000/— డిపాజిటు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రం ఈ పనికిగాను కనుపరచిన ధరావతులో 2/5 వ వంతు మాత్రం చెల్లించిన చాలును.
4. నెల్లూరు సర్కిల్—సూపరింటెండింగ్ యింజనీరుగారు పైపుకై వచ్చిన ఏ టెండరు గాని లేక మొత్తం టెండర్లుగాని త్రోసివేయుటకు పూర్తి హక్కులు కలిగియుండును.
ఈమం. శివరామిరెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్ — నెల్లూరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada—3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75226

గ్రామీణ ప్రాంతాలలో సంచార వైద్యశాలలు

రాష్ట్రపతి సూచన

కొట్టాయం, ఫిబ్రవరి 4 : దేశంలోని దారిద్ర్యం, అవిద్య నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు హృదయ పూర్వకంగా సహకరించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉద్బోధించారు.

ఇక్కడకు 20 కిలోమీటర్ల దూరంలోగల కరుకచల్ వద్ద కోటి రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్న ఆసుపత్రి భవనాలకు శంకుస్థాపన చేసిన సందర్భంలో ఆయన దేశ ప్రసంగిస్తూ నవభారత నిర్మాణంలో అధిక సంఖ్యాక ప్రజలు పాల్గొనడం ఎంతైనా అవసరమని అన్నారు.

సేవా భావం లోపించినట్లయితే అనుకున్న లక్ష్యాలను సాధించలేమని ఆయన హెచ్చరించారు.

శ్రీ లంకలోని జాఫ్నాలో సహకార వైద్య శాలలను తాను చూచానని అని తక్కువ రుసుం తీసుకుని సామాన్యప్రజలకు వైద్య సేవచేస్తున్నవని రాష్ట్రపతి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల వైద్య వసతి పెరగాల్సి వస్తే ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన చెప్పారు.

గ్రామీణ ప్రజల అవసరాలను త్వరగా తీర్చడానికి సంచార వైద్యశాలలు బాగా ఉపకరించగలవని ఆయన సూచించారు.

ఏలూరు మునిసిపాలిటి నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా ఏలూరులో గల మున్సిపల్ క్యాంటీను భవనము 5 సం. లు ఆక్రమించు కొనుహక్కును 21—2—72తేదీన ఉ. 11 గంటలకు శ్రీ కమీషనరుగారిచే గాని లేక వారి అధికారము పొందిన వారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును.

పాటలో పాల్గొనదలచినవారు రు. 500లు పాట దరావత్తు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. ఇతర వివరములు ఆఫీసువని చేయు వేళలో పొందవచ్చును.

(సం) సిహెచ్. యస్.ఆర్.ఎ. శర్మ,
మున్సిపల్ కమీషనరు

శ్రీశైల దేవస్థానము

టెండరు నోటీసు

శ్రీశైలదేవస్థానము ట్రాన్సుపోర్టుకునంబంధించిన సైకిళ్లు సైజులు (1) 9.00 × 20 (2) 8.25 × 20 (3) 5.90 × 15గల వాటిని రీట్రేడింగు మరియు రీక్యావింగ్ చేయగల కంపెనీవార్లు సదరు దేవస్థానము ఆఫీసుకు తమ పేట్ల వివరములు సీలువేసిన టెండర్లను పంపవలయును. టెండరు కాలపరిమితి 1—4—72 నుండి రెండు సంవత్సరములు. టెండర్లు చేరవలసిన ఆఖరు తేది: 21—2—72 మధ్యాహ్నము 1—00. టెండర్లు 21—2—72వ తేది మధ్యాహ్నము 3 గంటలకు తెరువబడును. డిపాజిట్టు రు: 2,500/— వివరములు కావలసిన దేవస్థానము ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం.) బి. గోవిందరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
శ్రీశైలం దేవస్థానము,
శ్రీశైలము, కర్నూలు జిల్లా.

దేశ ప్రగతికి ఏడుకొండలవాని ఆశీస్సులు: ప్రధాని ఆశాభావం

తిరుపతి, ఫిబ్రవరి 4 : దేశం పురోగమించడానికి ప్రజలు తమ సహాత్తరమైన సంప్రదాయాలు, సంస్కృతికి అనుగుణంగా వ్యవహరించడానికి వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉపకరించగలవని తాను ఆశిస్తున్నానని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన బ్రహ్మోత్సవమైన బహిరంగసభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ స్వామివారి పాదాల సన్నిధిలో నిలిచి నందే లభించిన అవకాశం కలుగడం ఇక్కడి ప్రజలు చేసుకున్న గొప్ప పుణ్యమని పేర్కొన్నారు.

ప్రజలలో ఐక్యతా భావం: ప్రధాని హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : అందరం భారతీయులమేనన్న ఒక భావం వలన ప్రజలలో ఐకమత్యం పెంపొందుతుందని, దేశ ప్రజలలో వేర్పాటు భావం తగ్గిపోయిందనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న పేర్కొన్నారు.

నిన్న ఇచ్చట చలనచిత్ర తారలు, నిర్మాతలు, దర్శకులు, తదితర చిత్రరంగంలోని ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో ప్రధాని ప్రసంగించారు.

ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అధితిరులు రాజభవన్‌లోని దర్బార్ హాలులో శోభాయమానంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మొత్తం 26,0000 రూపాయలు జాతీయ రక్షణ నిధికి ప్రధానికి అందజేశారు.

విజయవాడ పౌర ఉత్సవార్థ సంఘం తరఫున 124226 రూపాయలను, రాజమండ్రిలోని పౌరపౌర కర్మాగారం తరఫున 11982 రూపాయలను ప్రధానికి అందజేశారు.

ఈ చెక్కులను ప్రధాని స్వీకరిస్తూ దేశం ఇచ్చిన పిలుపు విని ధన రూపంగా విరాళాలు ఇవ్వటమేగాక, ఫిలిం పరిశ్రమలో వారు గాయపడిన సైనికులకు వినోద కార్యక్రమాల వంటివి ఏర్పాటు చేస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు.

ఇటీవలి యుద్ధంలో మనం ఎంతో సమైక్యతతో ఉండగలమో స్పష్టం అయిందని ప్రధాని హర్షం వెలిబుచ్చారు.

ప్రధానికి ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర కళాకారుల తరఫున రూ. 262171.03 లు రక్షణ నిధికి అందజేయబడినవి.

బి.సి.ఎస్. తరఫున ప్రధాని కి రు. 40000 రూపాయలను శ్రీమతి లోడా మిస్త్రీ అందజేశారు. రైల్వేమహిళల తరఫున 10000 రూపాయలను శ్రీమతి తారుసింగ్ అందజేశారు. మింట్ అధికారుల తరఫున 11000 రూపాయలు ఇవ్వబడినవి. విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీరు పరిపాలన విభాగం, ప్రాజెక్టు విభాగం సిబ్బంది 2500 రూపాయలు అందజేశారు.

ప్రజలలో ఒకరి కష్టాలను, సుఖాలను పంచుకొనటంలోనే భారత్‌దేశపు శక్తి ఇమిడి ఉన్నదని తమ ప్రసంగంలో శ్రీమతి గాంధి అన్నారు.

రాజభవన్‌లో నిన్న జరిగిన కార్యక్రమాలలో వివిధ సంస్థలు మొత్తం 4.4 లక్షల రూపాయలను జాతీయ రక్షణనిధికై ప్రధానికి అందజేశారు.

ఇకపై ఎన్ని క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ప్రతి క్లిష్ట పరిస్థితి దరిమిలా దేశం ఇంకా ఇంకా బలపడగలదనే ఆశాభావాన్ని ప్రధాని తమ ప్రసంగంలో వ్యక్తం చేశారు.

ప్రధానికి తన వాదాన్ని విన్పించడానికి డాక్టర్ టి.వి.ఎస్. విఫలయత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: విజయవాడ తూర్పు శాసనసభా నియోజకవర్గపు ప్రస్తుత శాసనసభ్యుడయిన డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు నిన్న గాంధిభవన్‌లో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి తన వాదాన్ని విన్పించడానికి విఫల యత్నం చేశారు.

కాంగ్రెసు కార్యకర్తలను ఉద్దేశించి శ్రీమతి గాంధి తాను చేస్తున్న ప్రసంగాన్ని ముగించిన వెంటనే డాక్టర్ చలపతిరావు లేచి నిలబడి అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెసు అధిష్టానవర్గం నిర్దేశించిన ఆదేశ సూత్రాలను పాటించడం జరుగలేదని అందుచేత తన వాదాన్ని వివరించుకోవడానికి తనకు అవకాశాన్ని ఇవ్వాలని కోరారు, (రామన్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు డాక్టర్ చలపతిరావుకు కాంగ్రెసు టిక్కెట్ లభించలేదు). డాక్టర్ చలపతిరావు మాట్లాడుతున్న సమయంలోనే జాతీయ గీతాలపన జరగడం ప్రధానమంత్రి గాంధిభవన్‌నుంచి వెళ్లిపోవడం సంభవించింది.

పాకిస్తాన్‌తో సమగ్రమయిన ద్వైపాక్షిక చర్చలకు భారతదేశం సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:

ఉపఖండంలో శాశ్వత శాంతి స్థాపనకోసం "ఏ సమయంలో నైనా ఎక్కడయినా, ఏ స్థాయిలోనయినా" పాకిస్తాన్‌తో సమగ్రంగా ద్వైపాక్షికమయిన చర్చలు జరపడానికి భారత్ సిద్ధమేనని న్యూఢిల్లీలోని రాజకీయ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

వెదురు మదురు చర్చలలో భారత్‌పాల్గొనబోదని కూడా వారు భావిస్తున్నారు. తమ దేశాన్ని శక్తివంతం చేసుకోడానికి, తమ లక్షమంది యుద్ధ కైదీలను తమదేశానికి రప్పించుకోడానికి పాకిస్తాన్ ఆధ్యక్షుడు శ్రీ జె. ఏ. భుట్టో ఇటీవలి తన పశ్చిమ ఆసియా, చైనా పర్యటనల సమయంలో చేసిన ప్రయత్నాలపై ఈ పరిశీలకులు పై విధంగా వ్యాఖ్యానించారు.

యుద్ధ కైదీలుగావున్న తనవారినందర్నీ రాబట్టుకొనేందుకు ఏదోవిధంగా భారత్‌ను చర్చల్లోకి దింపాలన్నదే శ్రీ భుట్టో లక్ష్యమై నప్పటికీ భారత్‌పై మరోమారుయుద్ధానికి ఆయన సన్నాహం చన్నడం లేదన్న నమ్మకం కలిగితేతప్ప ఆ చర్చల ప్రతిపాదనకు ఢిల్లీ ఏమాత్రం ఒప్పుకోబోదని పరిశీలకులు అంటున్నారు.

పాకిస్తాన్‌లో జరిగే ఏకాంత ద్వైపాక్షిక చర్చలయినాసరే ఉభయదేశాల రాజకీయ సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు కమ్యూనికేషన్లు, శాశ్వత పరిహారాలు సుస్థిర శాంతి మొదలైన యావత్ సమస్యలపై జరగాలని భారతదేశం భావిస్తోంది. పాక్ యుద్ధ కైదీలు భారత్ సైనిక దళాల ముక్తి వాహిని దళాల ఉమ్మడి సైన్యాధిపత్య వర్గానికి లొంగిపోయినందువల్ల ఈ యుద్ధ కైదీల సమస్య పై చర్చలు పాకిస్తాన్‌కు భారత్, బంగ్లాదేశ్‌లకు మధ్య జరగాలని పరిశీలకులు పేర్కొంటున్నారు.

శ్రీ భుట్టో నిజంగా శాంతిని నాంది స్తున్నట్లయితే మూడవపక్షం మధ్యవర్తిత్వం వల్ల భద్రతామండలి లేదా బ్యాంకాక్ సమితి మధ్యవర్తిత్వంవల్ల అది సిద్ధించదని ద్వైపాక్షికమయిన సంప్రదింపుల ద్వారామాత్రమే ఆ శాంతి సాధ్యమని పరిశీలకులు పొడిచెబుతున్నారు.

బంగ్లాదేశ్‌లోని భారత సైనిక దళాలు క్రమేపీ ఉపసంహరించబడు తున్నాయని, బంగ్లాదేశ్‌పట్ల ప్రపంచ రాజ్యాల వైఖరి, ముఖ్యంగా శ్రీ భుట్టో ఉద్దేశ్యం మొదలైన వెక్కు వాస్తవాలపై ఈ సేనల ఉపసంహరణ లనేది ఆధారపడి వున్నందువల్ల మొత్తం సేనల దశ సంహరణకు గడువును నిర్ణయించడం సాధ్యంకాదని పరిశీలకులు అంటున్నారు.

ఇదిలా వుండగా బంగ్లాదేశ్‌కు దాదాపు 70 లక్షల మంది శరణార్థులు తిరిగి వెళ్ళారని, భారత, బంగ్లాదేశ్‌లకు ఇది చెప్పుకోదగ్గ విజయమని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కడప, ఫిబ్రవరి 4 : ఇటీవల భారత—పాక్‌యుద్ధంలో వీరమరణం పొందిన ఒక సైనికుని సతీమణికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ ఆయుధుపేలుకొపాయలను బహూకరించారు. ప్రధాని ఈ మొత్తాన్ని సైనికుని భార్యకు అందజేస్తూ యుద్ధంలో ఆ సైనికుడు ప్రదర్శించిన సాహసాన్ని కొనియాడారు.

పాక్‌కు అమెరికా ఆయుధాలు సరఫరాపై భారత్ తీవ్ర వైఖరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : పాకిస్తాన్ కన్నుపొంచిన ఆయుధాలను అమెరికా సరఫరా చేయటం మొదలుపెడితే దీనిని భారత్ తీవ్రమైన అంశంగా పరిగణిస్తుంది.

పాకిస్తానుకు ఆయుధాలు సరఫరా చేయాలనే విధానాన్ని అమెరికా కొనసాగిస్తే, భారత అమెరికా సంబంధాలలో తీవ్రమైన అవాంతరాలు కలుగుతాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

జాన్ అండర్సన్ పత్రాల ప్రకారం భారత్ భావాలను చక్కగా అర్థం చేసుకున్నట్లు చెప్పబడుతున్న ఢిల్లీలోని అమెరికా రాయబారి శ్రీ కీటింగ్ నిన్న అమెరికా అధ్యక్షుడి కలుసుకున్నప్పుడు తమ భావాలు స్పష్టం చేయమంటని భావిస్తున్నారు.

రాష్ట్రంలో 27 స్థానాలకు రిపబ్లికన్‌ల పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : భారత రిపబ్లికన్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో 27 శాసన సభా స్థానాలకు పోటీ చేస్తుంది.

పార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ తమ అభ్యర్థుల జాబితాను నిన్న విడుదల చేశారు. పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ టి. వి. రమణయ్య రెండు స్థానాలకు పోటీచేస్తారు.

తెలుగు భాష మాట్లాడే రెండు వేర్వేరు రాష్ట్రాల (ఆంధ్ర, తెలంగాణా) ఏర్పాటుకు తమ పార్టీ మద్దతును శ్రీమతి ఈశ్వరీబాయ్ పునరుద్ఘాటించారు. శ్రీమతి ఈశ్వరీబాయ్ పోటీ తెలంగాణా ప్రజాసమితి పతాకం క్రింద పోటీచేస్తారు.

తెలంగాణాలో మొత్తం ఆరు స్థానాలకు రిపబ్లికన్ పార్టీ పోటీ చేస్తుంది. రాష్ట్ర శాసనసభలో శ్రీ రమణయ్య శ్రీమతి ఈశ్వరీబాయ్ రిపబ్లికన్ పార్టీ తరఫు సభ్యులుగా వున్నారు.

రాజస్థాన్, మధ్యప్రదేశ్ బీహారుల్లో అన్నిసీట్లకు జనసంఘం పోటీ

రాంచీ, ఫిబ్రవరి 4 : రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్ శాసన సభలలోనూ, ఢిల్లీలోనూ అన్ని స్థానాలకు జనసంఘ్ పోటీ చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరసింగ్‌భండారీ ప్రకటించారు.

దేశంలోని వివిధ శాసన సభలకు మొత్తం 1600 స్థానాలకు జనసంఘ్ పోటీచేస్తుంది. పశ్చిమ బెంగాల్‌లోని 280 స్థానాలలో జనసంఘం 46 స్థానాలకు పోటీ చేస్తుంది.

ఇటీవలి యుద్ధంలో భారత్ సాధించిన యుద్ధాన్ని కాంగ్రెసు పార్టీ తన ఎన్నికల ప్రచారానికి వినియోగించుకొనరాదని, కార్యక్రమాలు విధానాలు ప్రాతిపదికగానే పోటీ చేయాలని ఆయన అన్నారు.

బంగ్లాకు సహాయంపై అసాధారణ సమావేశం

పక్షం రోజుల్లో సమితి ఏర్పాటు

ఢాకా, ఫిబ్రవరి 4 : బంగ్లాదేశ్‌లో సహాయ కార్యక్రమాలకై అత్యవసరంగా గైకొనవలసిన చర్యలను గురించి సమితి సహాయక సంస్థతయారుచేసిన నివేదికను గురించి పరిశీలించటానికి వచ్చే పక్షం రోజుల్లో ఒక అసాధారణ సమావేశాన్ని ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేస్తుంది.

ఈ విషయాన్ని నిన్న యిచ్చిన సమితి సహాయక బృందం అధినేత శ్రీ టానిస్ శ్రీనివాసన్ వెల్లడిస్తూ బంగ్లాదేశ్‌కు ఉదారంగా సహాయం అందజేయవలసిందిగా ఈ సమావేశంలో వివిధ దేశాలు ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేయగలరని తెలియ జేశారు.

బొంబాయినుండి 16 మంది సంస్థా కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ

బొంబాయి, ఫిబ్రవరి 4 : మహారాష్ట్ర శాసనసభకు బొంబాయిలోని 16 స్థానాలకు పోటీ నేనో 16 మంది సిండికాంగ్రెసు అభ్యర్థుల పేర్లను నిన్న బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెసు సంఘం ప్రకటించింది.

పార్టీ నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఈ జాబితాను విడుదల చేశారు. అభ్యర్థుల జాబితాలో ఒక స్త్రీ అభ్యర్థి కూడా లేకపోవటం గురించి ఆయన వివరిస్తూ స్త్రీలు పోటీ చేసి వోడిపోవటం తమకు ఇష్టంలేదని అన్నారు. ఇదే కారణంచేత అల్పసంఖ్యాక వర్గాలనుండి ఏ అభ్యర్థిని నిర్లక్ష్యం చేయలేదని అన్నారు. బహుశా త్వరలో ఇద్దరు లేక ముగ్గురు అభ్యర్థులు గల అనుబంధ జాబితా ఉంటుందని ఆయన తెలియజేశారు.

బంగ్లాదేశ్‌ను పాక్ గుర్తించాలి

కొట్టాయం, ఫిబ్రవరి 4 : బంగ్లాదేశ్‌ను స్వతంత్ర దేశంగా పాకిస్తాన్ గుర్తించడం దాని ప్రయోజనాలకే అనుగుణమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న సూచించారు.

కొట్టాయం పురపాలకసంఘంవారు తన గౌరవార్థం చేసిన పౌర సన్మాన సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఇటీవలి వరకు వెనుకడిన విదేశాలు ఇప్పుడు బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి ముందుకు వస్తున్నవని తాను అన్నారు. ఇతర సమాచారము, ఈ క్రింది సంతకపు దారువి. ఆఫీసులో అన్ని పనిలోజాలలోనూ పొందవచ్చును.

ఖుల్నాలో లక్షమంది వధ: పాక్ సేన కిరాతకం

ఢాకా, ఫిబ్రవరి 4 : పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్‌ను ఆక్రమించిన 9 నెలల కాలంలోనూ ఒక్కఖుల్నాలోనే వివిధ సంస్థల ప్రకారం లక్షమంది ప్రజలను చంపినట్లు తెలుస్తున్నది.

ఇటీవల ఖుల్నా పర్యటించి వచ్చిన బంగ్లాదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ షేక్ అబ్దుల్ ఆజీజ్ నేడు యీ విషయం తెలిపారు.

జెంగారిలో కారణం మాత్రమే ఆహారాయకులను పాక్ సైన్యం నిర్దాక్షిణ్యంగా హతమార్చిందని ఆయన అన్నారు.

గగన్‌మహల్, మిర్యాలగూడాలకు కాంగ్రెస్ అభ్యర్థులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : ఆంధ్రప్రదేశ్‌లోని గగన్ మహల్ శాసనసభ నియోజకవర్గానికి శ్రీమతి శాంతాబాయ్ అభ్యర్థిత్వాన్ని మిర్యాలగూడా శాసనసభ నియోజకవర్గానికి శ్రీ జితేంద్రరెడ్డి అభ్యర్థిత్వాన్ని కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం నిన్న ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము
కాంప్ ఆఫీసు, 'దిల్‌కుష' హైదరాబాద్—4
టెండరు నోటీసు
No. APAU/UE/GENL/15/TN 39/20/71-72 Dt 31—I—1972

ఈ క్రింద వివరించిన పనులకు III వ తరగతి లేక ఆ పైన తరగతులకు చెందిన కాంట్రాక్టర్లనుండి సరియు ప్రఖ్యాత సంస్థలనుండి, లగి. అనుభవము కలిగియుండి, రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వము లేక రైల్వేలు, లేక ఎం. ఇ. ఎస్.లో రిజిస్టరైన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారుచే దిరేకుష, సోమాజిగూడ, హైదరాబాద్—4 న 15—2—1972 సు: 1—30 గంటలవరకు స్వీకరించబడును. టెండర్లు యూనివర్శిటీ ఇంజనీర్ వారి ఆదే రోజు సు: 2 గంటలకు వారి ఆఫీసులో హాజరైన కాంట్రాక్టర్ల సమక్షమున తెరవబడును.

నెం.	పని పేరు	కాంట్రాక్ట్ విలువ	టెండరు ఫారం ఖరీదు	పూర్తిచేయు వలసిన కాలము	ధరావతు
1.	ఆల్ ఇండియా రోలర్ ఫ్లోర్ మిల్స్ (ఫెడరేషన్) లిమిటెడ్, లాం, గుంటూరు జిల్లా. (ఎ) 8 టెండర్లు పశువులకు షెడ్డు, 8 టెండర్లు రిహాబిలిటేషన్ షెడ్డు నిర్మించుట. మరియు అనుబంధ పనులతో సహా (బి) పైపులేన్ నిర్మాణము. (సి) అడ్మినిస్ట్రేటివ్ భవనపు నిర్మాణము	7.50 లక్షలు	రు. 77.25	1 సం.లు	రు. 18,750

నమునిః— (1) కాంట్రాక్టు ఫారం లభ్యము.
(2) టెండరు డాకుమెంట్లు ఖరీదును నగదుగా లేక మనిఆర్డరు ద్వారా యూనివర్శిటీ ఇంజనీర్, కాంప్ ఆఫీసు దిల్‌కుష, హైదరాబాద్—4 వారికి చెల్లించి టెండరు డాకుమెంట్లను పొందవలెను. పోస్టు ద్వారా టెండరు డాకుమెంట్లు పంపబడవు.
(3) టెండర్లు అమ్మకమునకు గాను యూనివర్శిటీ ఇంజనీరు వారి ఆఫీసులో 10—2—72 నుండి 14—2—72 వరకు లభించును. టెండరు డాకుమెంట్లు కొనుగోలుకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 11—2—1972.
(4) ధరావతు, తదుపరి సెక్యూరిటీ డిపాజిట్టు మొత్తములు ధరావతు, తదుపరి డిపాజిట్లలో రాయితీలు, బ్యాంకు గ్యారంటీలు లంగీకరించు విషయము వగైరాలు ఆంధ్రప్రదేశ్ ప్రజా పనుల శాఖ నిబంధనల మేరకు వుండగలవు. ఇతర సమాచారము, ఈ క్రింది సంతకపు దారువి. ఆఫీసులో అన్ని పనిలోజాలలోనూ పొందవచ్చును.
(5) పని యొక్క పూర్తి వివరములు, పై పనులకు సంబంధించిన డ్రాయింగులు పరిశీలనకు యూనివర్శిటీ ఇంజనీరు వారి ఆఫీసులో 7—2—72 నుండి 14—2—72 వరకు లభించగలవు.
(6) ఏ కారణము వివరించకుండానే ఏ టెండరు నైనను లేక అన్నింటిని నిరాకరించు హక్కు ఈ క్రింది సంతకపు దారునికి కలదు.

(సం) సి. కె. లోగనాథం,
యూనివర్శిటీ ఇంజనీర్.

UNION PUBLIC SERVICE COMMISSION
Advertisement No. 6

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1972 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well-qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 × 10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1st January, 1964 and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 6th March, 1972 (20th March, 1972 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 8 permanent. Posts at S. Nos. 5, 8 and 14 permanent but appointment on temporary basis. Post at S. No. 15 permanent but appointment on temporary basis as it is a temporary vacancy for about 9 months in the first instance. Posts at S. Nos. 1, 2, 3, 7, 10 and 13 temporary but likely to continue indefinitely. Posts at S. No. 3 temporary but likely to continue on long term basis. Post at S. No. 12 temporary but likely to continue on year to year basis. Posts at S. Nos. 4, 11 and 16 temporary but likely to continue.

Twenty-four posts at S. No. 2 and post at S. No. 7 reserved for Scheduled Castes candidates who alone need apply. Eleven posts at S. No. 8 reserved for Scheduled Tribes candidates who alone need apply. Seventy-four posts at S. No. 5 reserved for Emergency Commissioned Officers/Short Service Commissioned Officers and out of these 74 posts, ten reserved for Scheduled Castes and four for Scheduled Tribes candidates belonging to the category of EC

రాజషాహి పట్టణంలో 1500 శవాలున్న మూడు సామూహిక సమాధులు

రాజషాహి, బంగ్లాదేశ్, ఫిబ్రవరి 4 : రాజషాహి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కుళ్ళిపోయిన శవాలతోను, అస్థిపంజరాల తోను నిండివున్న మూడు సామూహిక సమాధులు బయటపడ్డాయి. ఈ మూడింటిలో దాదాపు 1500 మంది శవాలు గాని, అస్థిపంజరాలుగాని ఉండి ఉండవచ్చునని భయపడుతున్నారు. చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా వున్నాయి. అయితే కొన్ని మాత్రం నిమోనియా యుద్ధం సమయంలో జాడ తెలియకుండా పోయినవారివిగా గుర్తించబడ్డాయి. బోయాలియా— క్లబ్ ఆవరణలోని సమాధిలో ఒక మృతదేహాని రాజషాహి విశ్వవిద్యాలయం ఆచార్యుడయిన డాక్టర్ అబ్దుల్ కయూమ్‌దిగా గుర్తించారు.

బహుముఖ వాణిజ్య, విద్యా కార్యకలాపాలతో కిటకిటలాడుతూ ఉండే ఈ పట్టణం ఈనాడు పాక్ సైనికుల కిరాతక చర్యల మూలంగా దాదాపు నిర్జీవంగా కనిపిస్తోంది. ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న బంగ్లాదేశ్ వార్తాసంస్థ విలేఖరికి గృహదహనాలు, మానభంగాలు, అమానుషాలకు పాల్పడిన మారణకాండ విశేషాలు కథనాలు వివరించాయి. ఒక స్త్రీని తన ప్రార్థన మందిరంలో ప్రార్థన చేసుకొంటుండగా సమీపములో పాక్ సైనికులు ఆమెను మానభంగం చేసి చంపివేసిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది. ఆమె తండ్రిని, భర్తను తీసుకుని వచ్చి వెంటబెట్టి వారి ఎదుటనే పాక్ సైనికులు ఈ కిరాతకత్వానికి తలపడ్డారట. దానితో ఆమె భర్త, తండ్రి గుండె పగిలి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారట.

ప్రపంచ ఆహార కార్యక్రమానికి భారత్ విరాళం

న్యూయార్క్, ఫిబ్రవరి 4: 1973—74 సంవత్సరానికిగాను ప్రపంచ ఆహార కార్యక్రమానికి భారతదేశం 10 లక్షల డాలర్లు (రు. 7.5 కోట్లు) విరాళం ప్రకటించింది.

సమితిలోని భారత ఉపశాశ్వత ప్రతినిధి శ్రీ ఎస్. పి. జైన్ ప్రపంచ ఆహార కార్యక్రమం అధికారుల సమావేశంలో ఈ ప్రకటన చేశారు.

1971—72 సంవత్సరంలో కంటే భారతదేశం ఇదే మొత్తం విరాళం ఇచ్చింది.

భారతదేశం ఆర్థికంగా చిక్కులను ఎదుర్కొంటున్నప్పటికీ, ఇప్పుడు ఈ విరాళం ప్రకటించిందనీ, ప్రపంచ ఆహార కార్యక్రమానికి భారత ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూండటమే ఇందుకు కారణమనీ శ్రీ జైన్ అన్నారు.

కోనసీమలో బస్సు కార్మికుల నిరవధికసమ్మె

అమలాపురం, ఫిబ్రవరి 4: జిల్లామొత్తంలో కార్మికుల ఉద్యోగుల సంఘం ఉమ్మడి పిలుపునకు స్పందించుకుని కోనసీమలోని ప్రయివేటు మోటారు తకటాల కార్మికులు ఉద్యోగులు అందరూ నిన్న నిరవధిక సమ్మె ప్రారంభించారు. కేంద్ర వేతనాల సంఘం సిఫారసులను అమలు జరపాలని వీరు కోరుతున్నారు. ఆయా సిఫారసులను యజమానులు ఆమోదించారు. కాని అమలు చేయలేదు. సమ్మెమూలంగా రాకపోకలకు గట్టి దెబ్బ తగిలింది. ఉద్యోగుల కార్మికుల సంఘం తరపున జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు శ్రీ కె. వి. రాఘవులు, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. హెచ్. కృష్ణమూర్తి, అమలాపురం బల్లా అధ్యక్షుడు శ్రీ అడ్డాల వెంకటరావు, అమలాపురం శాఖ కార్యదర్శి శ్రీ పి. హెచ్. సత్యనారాయణ రాజోలుశాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ వి. వీరభద్రరావు, కె. భూషణం, కార్మిక సంఘం తరపున శ్రీ జాన లక్ష్మణరావు, శ్రీ కుడి పూడి కృష్ణమూర్తి సమ్మెకు నాయకత్వం వహిస్తున్నారు. ప్రయివేటు బస్సులు, ఆర్. టి. సి. బస్సులు మామూలుగానే తిరుగుతున్నాయి. పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

రాజోలు తాలూకాలో తిరిగే 36 ప్రయివేటు బస్సులు కార్మికులు సమ్మె మూలంగా విరిచివేయబడినవని తపాలాగాని, పత్రికలుగాని అందలేదని, ప్రజలు ఆందోళన చెందుతున్నారని రాజోలు ఆంధ్రపత్రిక విలేఖరి వ్రాస్తున్నారు.

(స్వ. వి.)

అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్వహణకు కొత్త సంస్థ

"ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ" ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: దేశంలో నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలను ఢిల్లీ, మద్రాసు, కలకత్తా, బొంబాయి— నిర్వహించే నిమిత్తం ఇంటర్నేషనల్ ఏర్‌పోర్ట్స్ అథారిటీ అనే పేరుతో ఒక నిర్వహణ సంస్థను ఏర్పాటు చేశారు.

ఇప్పుడు ఇండియన్ ఏర్‌లైన్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా వున్న శ్రీ బి. ఇస్రానీ, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ పూర్తి కాలపు చెయిర్మన్‌గా నియుక్తులైనారు. ఇంత వరకు అంతర్జాతీయ విమానాశ్రయాలను కూడా మిగిలిన అన్ని పౌరవిమానాశ్రయాలతో పాటు పౌరవిమానయానశాఖ నిర్వహిస్తున్నది.

త్వరలో అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్వహణను, పౌరవిమానయాన శాఖనుంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ స్వీకరిస్తుంది.

పార్లమెంటు చట్టం ద్వారా యీ సంస్థ ఏర్పడింది.

వియత్నాంలో శాంతికి విమోచన దళం కొత్త ప్రతిపాదనలు

పారిస్, ఫిబ్రవరి 4 : వియత్నాం నుండి అమెరికా తన సేనలన్నిటిని ఉపసంహరించుకున్న రోజునే తాము యుద్ధ ఖైదీలందరినీ విడుదల చేయగలమని దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి దళం నిన్న ప్రతిపాదించిన శాంతి ప్రతిపాదనలలో పేర్కొన్నారు. ముందుగా సైగాన్ ప్రభుత్వము అధ్యక్షుడు గుయెన్‌వాన్‌థీయూ రాజీనామా చేసినట్లయితే, అమెరికా దళాలు ఉపసంహరణ తరువాత సైగాన్ ప్రభుత్వంలో తమ వర్గాలు జరుపబడుతుని కూడా ప్రతిపాదనలో జాతీయ విముక్తి దళం పేర్కొన్నది.

నిన్న ఇచ్చిన జరిగిన 143 వియత్నాం సమావేశంలో జాతీయ విమోచన దళం ప్రతినిధి గుయెన్‌వాన్‌టియెన్ ఈ ప్రతిపాదనను అమెరికా ప్రతినిధికి, దక్షిణ వియత్నాం ప్రతినిధికి అందజేశారు. ఈ ప్రతిపాదనలను ఉత్తర వియత్నాం వెంటనే బలపరచింది.

దక్షిణ వియత్నాంలోని రాజకీయ పార్టీ లన్నింటికీ ఆమోద యోగ్యమైన పద్ధతిలో సార్వత్రిక ఎన్నికలు జరుపబడగలవని కూడా ప్రతిపాదనలలో పేర్కొన్నారు.

సూత్రప్రాయంగా బంగ్లాకు జకార్తా గుర్తింపు

జకార్తా, ఫిబ్రవరి 4 : బంగ్లాదేశ్‌ను ఇండోనేసియా మాత్రప్రాయంగా గుర్తించగలదని ఇండోనేసియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదం మాలిక్ నిన్న విలేఖరులతో చెప్పారు.

ఇండోనేసియా వైఖరి గురించి ఢాకాలోని తమ దేశపు దౌత్య ప్రతినిధి హబీబ్ రియన్ బంగ్లా విదేశాంగమంత్రి అబ్దుల్ సమద్‌అజాద్‌కు తెలిపారని ఆయన అన్నారు.

ఢాకా, రావల్పిండిల మధ్య ఒక అవగాహన కుదిరిన తరువాత, బంగ్లాదేశ్ నుండి భారత దళాలు వైదొలగిన తరువాత బంగ్లాదేశ్‌ను ఇండోనేసియా గుర్తించగలదని ఆయన తెలిపారు.

జమ్మూ కాశ్మీర్‌లో మసూద్‌తో సహా 20 మంది నిర్బంధం

శ్రీనగర్, ఫిబ్రవరి 4 : ప్రజా భద్రత కింద గత రెండు రోజులలోను మువులానా మహమ్మద్‌మసూద్, మొహా—ఉద్—దిన్—కారాలతో సహా 20 మందిని నిర్బంధంలో పెట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి నిన్న ఇచ్చిన తెలిపారు.

మొన్నటినుండి అరెస్టులు జరుగలేదనీ, రాష్ట్రంలో పరిస్థితి శాంతియుతంగా మామూలుగా ఉన్నదనీ ఆయన అన్నారు.

వివాహము

బందరు, ఫిబ్రవరి 4 : శ్రీ పాలకుర్తి వెంకటరావు తమ చతుర్థ పుత్రిక చి. సౌ. వసంత లక్ష్మి చి. సీతారామప్రసాద్ (శ్రీతాడికొండ మాధవరావు పుత్రుడు)కు యిచ్చి వివాహం జరిపారు. జిల్లాలోని ప్రముఖులు ఆధికారులు, అధికారులు పాల్గొని వధూవరులను వాశీర్వదించారు. (స్వ.వి.)

మహారాష్ట్రలో 20 మంది మంత్రులకు కాంగ్రెస్ టికెట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెస్ కేంద్ర పర్యవేక్షకసంఘం నిన్న మహారాష్ట్రకు చెందిన 20 మంది మంత్రులకు అనుమతి ఇచ్చింది. పార్టీ టిక్కెట్లు ఆశించనటువంటి శ్రీ మధుకాకర్‌రావుచౌధరి, శ్రీమతి ప్రతిభా దేవిసింగ్‌పాటిల్‌లుకూడా ఈ 20 మందిలో వున్నారు. ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్‌కు ఇరిగేషన్ మంత్రి శ్రీ శంకర్‌రావుచవాన్‌కు ఇదివరకే టిక్కెట్లు యివ్వబడ్డాయి. ఇప్పుడు మహారాష్ట్ర మంత్రివర్గంలోని 30 మంది మంత్రులలో ముఖ్యమంత్రి శ్రీ నాయక్‌సహా 22 మంది పాతనియోజక వర్గాలనుంచి పోటీ చేస్తున్నారు. మిగిలిన 8 మందికి మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి యివ్వలేదు.

రొడీషియా సమస్యపై ఆఫ్రికా దేశాల తీర్మానం

మండలిలో చర్చ: బ్రిటన్ వీటో చేయగలదనే అనుమానం

అడిస్‌అబాబా, ఫిబ్రవరి 4 : బ్రిటన్‌కు, రొడీషియాలో స్మిత్ నాయకత్వాన గల అక్రమ ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒప్పందాన్ని బ్రిటన్ అమలు చేయరాదంటూ ఇచ్చిన సమావేశం జరుపుతున్న భద్రతామండలిలో ఆఫ్రికన్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానంపై నిన్న చర్చ జరిగింది. అయితే యీ తీర్మానాన్ని బ్రిటన్ వీటో చేయగలదేమోనన్న అనుమానం మండలి సభ్యులలో బాగా కనిపించింది.

ఆఫ్రికా దేశాల సంఘం తరపున యీ తీర్మానాన్ని సోమాలియా ప్రతినిధి విదేశాంగమంత్రి అయిన శ్రీ ఒమర్‌ఆర్షే మండలిలో ప్రతిపాదిస్తూ యీ తీర్మానంపైన బ్రిటన్ వీటో గనుక ఉపయోగిస్తే, మండలి అవసరకత గురించి ఆఫ్రికా రాజ్యాలలో అనుమానం కలగటం తథ్యమని పేర్కొన్నారు.

ఆఫ్రికా రాజ్యాలు తమలో తాము తీవ్రంగా చర్చించుకున్న తరువాత యీ తీర్మానాన్ని రూపొందించాయి. రొడీషియాలో రాజ్యాంగ, రాజకీయ ఒప్పందం సాధించుకోనటానికి తక్షణమే ఒక సమావేశం ఏర్పాటు చేయక, దానిలో ఆఫ్రికా వాసుల ప్రతినిధులు పాల్గొనటానికి అవకాశం వుండాలని ఆ తీర్మానం కోరుతున్నది.

తీర్మానం పై వీటో ప్రయోగాన్ని నిరోధించటానికి అవకాశాలను గురించి, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు, పాశ్చాత్యరాజ్యాల ప్రతినిధులు విడివిడిగా సమావేశాలు జరిపి నిన్న చర్చలు జరిపారు.

పాక్ మంత్రివర్గ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : పాక్ అధ్యక్షుడు భుట్టో అధ్యక్షత క్రింద నిన్న పాక్ మంత్రివర్గం ప్రత్యేక సమావేశం జరిగింది. దేశములో సైనిక పాలన అంతం కావాలని, ప్రజాప్రతినిధుల ప్రభుత్వం నెలకొనాలన్న నినాదాలకి ఆందోళన అధికమవుతున్న సమయములో పాక్ మంత్రివర్గం నిన్న సమావేశం జరిపింది.

నిన్నటిసమావేశానికి ఉపాధ్యక్షుడు నూరుల్ అమీన్, ఇద్దరు తప్ప మిగిలిన మంత్రులు, ఆధ్యక్ష సలహాదారులు, హైకమిషనర్లు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

రాలీఖాన్ హెచ్చరిక

పాకిస్తానులో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు ఆటంకాలు కల్పిస్తే, ఇటీవల రాజ్యాంగం పునరుద్ధరణకై జరిగిన ఆందోళనకంటే ఇంకా పెద్ద దౌత్యపు ఆందోళనలు జరుగుతవని నేషనల్ అవామీపార్టీ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ హెచ్చరించినట్లు పాక్ రేడియో ప్రసారం చేసింది.

స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగడానికి ముందే ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వాధికారం అప్పగించాలని ఆయన కోరారట.

చేనేత వారల అభిమాన నూలు

"లక్ష్మీ గణపతి"

100 వ నెంబరు ఈజిప్షియన్ గీజా కూంబ్డ్
80 వ నెంబరు ఈజిప్షియన్ సెమీ కూంబ్డ్
60 వ నెంబరు నూడన్ స్పెషల్ కార్డెడ్ మాలు

ఎలవలు మరియు కోస్పులో లభించును.

త్వరలో 120 వ నెంబరు గీజా కూంబ్డ్ మాలు తయారగును.

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత సహకార సంఘములకు ప్రత్యేక తగ్గింపు ధర యివ్వబడును.

వివరములకు క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, నెల్లూరు. (ఆం.ప్ర.)

P.B. No. 55

ఫోన్: 588. (గ్రామ్స్: "NELCOSPIN")



డాక్టర్లచే వాడి మరబడిన

స్ప్రెమ్సిల్స్

గొంతు నొప్పులను కలిగించే క్రిములను చంపును సత్వరమైన ఖచ్చితమైన నివారణ నిచ్చును

CHRB-28-152 7a



ఆరోగ్యాన్ని పెల్లు వికింపజేయుటకు ద్రాక్షోవిన్ స్పెషల్ కన్న అత్యుత్తమమైనది లేదు.

ద్రాక్షోవిన్ ఆకలిని పుట్టించును, జీర్ణశక్తిని వృద్ధి చేయును, శక్తి నిస్తుంది, సుఖనిద్ర పెంపొందింపజేయును.

ద్రాక్షోవిన్ స్పెషల్ యొక్క ప్రతి గ్రుక్కలోను ఆరోగ్యముంది.

ధూతపాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పన్వేల్, బొంబాయి.

Ratan Batra/DI-D/TEL.93

గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్

పూర్తిగా భారతీయమైనది—

■ యాజమాన్యం ■ అజమాయిషీ ■ నిర్వహణ ■ సాంకేతిక నైపుణ్యం

టొబాకో హౌస్, బొంబాయి-56

మహాత్తర అభ్యుదయ గాథ

1930వ సంవత్సరంలో గోల్డెన్ టొబాకో కంపెనీ స్థాపనకు స్వదేశీ ఉద్యమం ప్రోత్సాహం కలిగించింది ■ ఆరంభం నుంచీ ఈ కంపెనీ స్వదేశీ సిగరెట్ పరిశ్రమను గూర్చి పాటుపడింది ■ ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీ సంస్థ అయిన గోల్డెన్ టొబాకో స్వయం కృషి మరియు స్వయం ఆధారంలను గూర్చి జరిపిన కృషి, సాధించిన ప్రగతివలన బాగా ప్రఖ్యాతి చెందినది ■ ఇప్పుడు ఇంకా మరొక పెద్ద అభివృద్ధి పొంద బోయే తరుణంలో, ఈ కంపెనీ భవిష్యత్తులో స్వర్ణయుగం కోసం చూస్తోంది....తన కోసం మరియు స్వదేశీ సిగరెట్ పరిశ్రమ కోసం.

GT (SP)-19-TEL

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. మాఘమాస బ. షష్ఠి
1972వ సం. ఫిబ్రవరి 5 శనివారం
శని: బ.షష్ఠి: రా. 12.58, చిత్త: ఇ. 5.04, వర్జ్యం: ప. 11.07 మొదలు 12.55 వరకు.

1972వ సం. ఫిబ్రవరి 6 ఆదివారం
అది: బ. సప్తమి: రా. 3.29, స్వాతి: 24.00, వర్జ్యం: ప.11.21 మొదలు 1.09 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. మాఘమాస బ. షష్ఠి
శనివారం

ప్రధానమంత్రి పర్యటన

—o:o—

ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. పుణ్యము, పురుషార్థము గూడా కలసి వచ్చేట్లుగా ఈ పర్యటన కొనసాగింది. విశాఖపట్నంలో బొటర్ హార్బరుకు శంకుస్థాపన చేయటం, 'టి. ఎస్. రాజేంద్ర' నౌకాబలంతరపునస్వీకరించడం, తిరుపతి దగ్గర కళ్యాణీ రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేయడం— ఇటువంటి ముఖ్యమైన పనులు కొన్ని ఈ సందర్భంలో జరిగాయి. ఇవి అన్నీ ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న సాగవలసిన అభివృద్ధికి సంబంధించినటువంటివి. ఆ పనులు పూర్తిచేసుకుంటూ, ప్రధానమంత్రి కొత్త కాంగ్రెస్ తరపున రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం కూడా ప్రారంభించారు. అది గూడా తగి ఉంది. రాష్ట్రంలో ఎన్నికల కార్యక్రమం ప్రారంభమైంది. వివిధ రాజకీయ పక్షాలు తమ తమ అభ్యర్థుల జాబితాలను ప్రకటిస్తున్నాయి. కొత్త కాంగ్రెస్‌వారు గూడా తమ ఒక జాబితా ప్రకటించారు. ఇంకా కొన్ని స్థానాలకు కొత్త కాంగ్రెస్ అభ్యర్థుల పేర్ల నిర్ణయం కావలసి ఉంది. ఆ కార్యక్రమం అట్లా సాగుతున్న ఉన్నా, పార్టీకోసం ప్రచారం ప్రారంభం కావలసిన అవసరం ఉంది. ఆ ప్రచారానికి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కాంగ్రెస్ తరపున ప్రధానమంత్రియే ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రచారసందర్భంలో ప్రధాన మంత్రి చాలా ముఖ్య విషయాలను మాట్లాడారు. అందులో కొన్ని పరాసర్మ యోగ్యతై ఉన్నాయి. అభ్యర్థుల నిర్ణయం వ్యవహారం ఇంకా అచ్చులో ఉన్నది గనుకను, ఇపుడు ఆ అభ్యర్థుల నిర్ణయం వ్యవహారంలో ఏవో కొత్త మార్గదర్శక సూత్రాలు పెట్టుకున్నామని అంటున్నారు గనుకను — ఆ పార్టీ ఏకైక నాయకురాలైన ప్రధాన మంత్రి ఆ వ్యవహారాన్ని గురించి వివరించడం ఉచితంగా ఉంది. ముఖ్యంగా ఆమె బలహీన వర్గాల వారిని గురించి మాట్లాడారు. అందులో ఏదో లోపం ఉన్నదనే ఆమెకు అనిపించి ఉండవచ్చు. అటువంటి పద్ధతిపై విమర్శ వస్తుందన్న అభిసంధి అచ్చట కల్గి ఉండవచ్చు. అందుకు ఆమె సమాధానం చెప్పారు. అంతవరకు అది బాగానే ఉంది.

కాని ఈ విషయం ఇంకా లోతుగా ఆలోచించవలసిందిగా కన్పిస్తున్నది. సమాజం బహ్యంగమైన దైనప్పుడు అచ్చట అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం సాధించడానికి ప్రతి పార్టీ కృషి చేయవలసి ఉంది. అందుకే ఇటువంటి సమాజాలలో దామాషా ప్రాతినిధ్యం పద్ధతి యోగ్యమైనదని రాజకీయ విజ్ఞాన శాస్త్రవేత్తలు భావించడం జరుగుతూ ఉంది. అట్లాకాక ఫెడరేషన్ సిద్ధాంతాన్ని కొంచెం పల్చన చేసి, దానిని అనుసరించడం వలన సత్ఫలితాలు కలుగుతాయి అన్న ధోరణి ఇంకోటి దేశంలో వ్యక్తం అవుతూ వస్తున్నది. బలహీనవర్గాలకు ఉచిత ప్రాతినిధ్యం లభించేట్లు చెయ్యడం ప్రజాస్వామ్యంలో అత్యవసరము అనవసరణీయమూ అయిన పద్ధతే అయినా, అక్కడ అది కులతత్వ ప్రకోపకారకమైన పరిణామాలు కలదిగా భాసించేట్లు ఏ సందర్భంలోనూ చూడకూడదు. ఇప్పుడు రాష్ట్రంలో ఒక నిధంగా కొత్త కాంగ్రెస్ అనుసరించిన పద్ధతి అటువంటి వైపరిణామాలకు దారితీసుగలదా అనేట్లు ఉంది. ఈ విషయాన్ని ప్రధానమంత్రి గ్రహించినట్లే కన్పిస్తున్నది. అందువల్లనే ఆమె ముందు ముందు ఇటువంటి పద్ధతులను దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం లేని సమయం రాగలదన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడి ఇన్ని సంవత్సరాలైనా అటువంటి పద్ధతి రాలేదంటే అందుకు ఎవరు బాధ్యులు? దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి ఏ బడి సాగిచినవారు బాధ్యులు. ఆ దృష్టిలో మార్పు వస్తుందంటే అంతా సంతోషించవలసిన విషయమే కాని ఇప్పుడు అది విపరీతంగా లోతుకు పోతున్నట్లు కన్పిస్తున్నది.

అంతేకాక ఈ ఎన్నికల ప్రచార సందర్భంలో పటిష్ట ప్రభుత్వ అవసర వాదం గూడా ఒకటి నడుబడుతున్నది. ఆ వాదానికి ప్రధాన మంత్రి చక్కని వాక్య శరీరాన్ని కల్పన చేశారు. ఆ వాదం యొక్క సారాంశం ఇది. కేంద్రంలో ఉన్న ప్రభుత్వంతోను, ప్రభుత్వంయొక్క విధానాలతోను, కార్యక్రమాలతోను, సంవదించే ప్రభుత్వాలు పటిష్టమైనవిగా ఏర్పడాలిసున్నది. ఇందుకు ఎన్నికల ఉపకరణం కావాలన్నది చెప్పకుండా తెలిసే విషయమే అయితే భారతదేశం ఫెడరేషన్ అని అంగీకరించినపుడు, ప్రజాస్వామ్యం అని ఒప్పుకున్నపుడు ఆ ప్రజాస్వామ్యం బహు భావాల వివాద సంవాదాలతో అభ్యుదయం చెందగలదన్న పద్ధతిని గ్రహించినపుడు, ఏకపక్ష ప్రభుత్వ వ్యాప్తివాదం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న సహజంగా ఉదయిస్తుంది. ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న అన్ని రాష్ట్రాలలోను కొత్త కాంగ్రెస్ గెలవవచ్చు. ఆ కొత్త కాంగ్రెస్ అధికారంలో లేవి రాష్ట్రాలు కొన్ని ఉన్నాయి. వాని విధానాలు కేంద్రంతో సంవదించనప్పుడు ఏమి జరుగుతుంది? ఇట్లా ఏకపక్ష ప్రభుత్వ వ్యాప్తి వాదం పజలలో ఎటువంటి భావాలను కల్పిస్తున్నదో, ఎంతవరకు ప్రజాస్వామ్య ధర్మపద్ధతికి విహితమై కన్పిస్తున్నదో ఎవరికి వారు ఆలోచించుకోవలసి ఉంటుంది.

అంతేగాక ఈ రకమైన వాదాలు మొదలైనవి కొన్ని కొన్ని పరిణామాలను పుష్ణించగలందులకు సమర్థంగా రూపొందిస్తున్నట్లు కన్పిస్తున్నాయి. వానిని గురించి విజ్ఞులు అప్పుడే కొంత కొంత ఊహపోహ వెలయిస్తున్నారు. ఈ పద్ధతులలో రాష్ట్రాలలో ప్రాంతీయ పక్షాలు తలఎత్తడానికి అవసరమైన వాతావరణం ఏర్పడుతున్నదని సంకోచిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అది అసాధ్యమైన విషయం కాదు. రాష్ట్రాలలో పటిష్ట ప్రభుత్వ వాదం పూర్వము ఉంది. 1962 ఎన్నికలలో ఆ పటిష్ట వాదం వివరీత పరిణామాలకు దారితీసి ఉంది. ఆ చరిత్రను గూడా మర్చిపోకూడదు. ప్రజాస్వామ్యంలో ఆలోచన, ఆచరణ గూడా ప్రజాస్వామ్య ధర్మ పద్ధతిని అనుసరించి ఉన్నపుడే, ఆ ప్రజాస్వామ్యం పుష్కలం అవుతుంది. బహుభావ సంవాద వివాదంలో అది అభివృద్ధి చెంది, ఉత్తమ స్థాయిని అందుకుంటుంది. ఈ ఎన్నికలలో వివిధ రాజకీయ పక్షాలు అటువంటి చర్చలతో ప్రజలను ప్రజాస్వామ్య ధర్మంలో విద్యావంతులను చేసి, దేశాన్ని చక్కనొత్తేందుకు కృషిచేయవలసి ఉంది.

స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత జంట నగరాలమీద పుండే వ్యామోహంలో అటు తెలంగాణా, అటు ఆంధ్రప్రాంతాల అభివృద్ధి కుంటుబడి, తెలంగాణా ఉద్యమం విజృంభించి ఆంధ్ర ఉద్యోగులు ఆంధ్రప్రాంతపు విశ్వవిద్యాలయాలలో సంతోషక విద్యను పొందిన వేలాది విద్యార్థులు, తమ సర్వస్వాన్ని ఒడ్డి తెలంగాణా వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధికి పందికొట్లు పెట్టుబడిని ఆంధ్ర రైతాంగం అర్పిస్తే తరలుగా చూడబడుతూ, ఆంధ్ర ప్రాంత అభివృద్ధి స్తంభించిపోయిన యీ పరిస్థితులలో ఆంధ్రప్రాంతం యికి ముందు ఎలాటి యీపడింపులకు, అవమానాలకు, ఆర్థిక దురవస్థకు గురి కాకుండా తన భవిష్యత్తును తాను తీర్చి దిద్దుకోవాలంటే పూర్వపు ఆంధ్ర రాష్ట్ర పునరుద్ధరణమే శరణ్యమని ఆంధ్ర స్వతంత్ర పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో స్పష్టం చేశారు.

ఆంధ్రులకు రెండు రాష్ట్రాలు పుండటం వల్ల లాభమే కాని నష్టం ఏ మాత్రం లేదని, ఒకే భాష మాట్లాడేవారికి రెండు రాష్ట్రాలు పుండటం భాషా రాష్ట్ర సూత్రానికి వ్యతిరేకం కాదని ఆంధ్రను తెలంగాణాను కలిపినందువల్ల వ్యక్తులకు బదులు వైషమ్యాలే ప్రబలాయని ఈ ప్రణాళికలో పేర్కొన్నారు.

బలహీనవర్గాల సముద్ధరణ

పూజ్యబాపూజీ ఆశించిన సమాజాన్ని స్థాపించాలంటే సంఘంలో అట్టడుగున పున్న హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన జాతుల సముద్ధరణకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలి. అందుకు తగిన కార్యక్రమాన్ని రూపొందించి కేవలం నివాదాలు చేయటంకాక చిత్తశుద్ధితో అమలుజేయగలం. స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రణాళిక పొదీ యిచ్చింది. ప్రస్తుత రాజ్యాంగ చట్టంలో యితర వెనుకబడిన తరగతుల వారికి పొదీ యున్నా పొందుపరిచి గత 24 సంవత్సరాలుగా అమలు కాని 15 (4), 16, 46, 340, 338 తో చేరిన 343 సూత్రాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేత తప్పనిసరిగా అమలు పరిచేందుకు వీలుగా సవరించేందుకు కృషి చేయగలమని కూడా ఈ ప్రణాళికలో పొదీ యుంచబడింది.

క్రమానుగతంగా వస్తున్న వృత్తిని సూచించే కులాలు వెనుకబడిన తరగతుల గుర్తింపుకు ప్రాథమిక లక్షణమని యిక చారిత్రక సత్యమని అందువల్ల వెనుకబడిన తరగతులను నిర్దేశించటంలో, వారికి సమాయం చేయటంలో కులాలు వారి సాంఘిక ఆర్థిక వెనుకబడిన తనానికి చిహ్నాలన్న విషయం మరువరాదని అయితే నెలకు 500 రూపాయలకంటే తక్కువ కలుంబల ఆదాయమున్న వారందరికీ కూడా అటువంటి సౌకర్యాలు కలిగించాలని అయితే ఉద్యోగాల విషయంలో మాత్రం కాదని స్పష్టం చేశారు.

అవాంతర ప్రమాద పరిస్థితులనుండి రక్షణ

అగ్నిప్రమాదం, వరదలు, కరువులు, ఉప్పెనలు పంటల నష్టానికి, పశుగణానికి లోనై పల్ల వచ్చే నష్టానికి, నిరుద్యోగంవల్ల కలిగే నష్టానికీ, వ్యవసాయ, గృహ నిర్మాణ పనుల్లో కలిగే నష్టానికి వ్యవసాయక, గ్రామీణ పారిశ్రామిక శ్రమ జీవులను పీడించే పడ్డి రేట్ల వల్ల కలిగే నష్టానికి రక్షణ కల్పిస్తామని ఆయా సందర్భాలకు తగిన విధంగా బీమా రక్షణ కల్పిస్తామని కూడా పొదీయుచ్చారు.

గ్రామాలు—పంటలు—అభివృద్ధి: గ్రామీణ అభివృద్ధి సంఘం ఏర్పాటు

వ్యవసాయదారులకు వారి పంటలకు తగిన ఆదాయాన్ని అభివృద్ధి చేయటానికి స్వతంత్ర పార్టీ కృషి చేస్తుందని, ప్రభుత్వమే ఒక నిర్ణీత రేటుకు వారి పంటలను కొనుగోలు చేయటం వల్ల దేశంలో బహుళార్థ సాధక పంటలు అభివృద్ధి చెందగలవనే విశ్వాసాన్ని ప్రకటించారు.

ప్రభుత్వం ఒక గ్రామీణ ఉద్యోగ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి గ్రామాలలో గల సంచాయితీ రాజ్య సంస్థలు, పెట్టుబడి సంస్థలు బ్యాంకులు, కంట్రాక్టర్లు సహకారంతో గ్రామాలలో అనేక అభివృద్ధి పథకాలను చేపట్టి ప్రతి తాలూకాలోను సిద్ధంగా సంతవరకు నిరుద్యోగాన్ని తొలగించటానికి ప్రయత్నించగలమని స్వతంత్రపార్టీ నిశ్చయం చేసింది.

వ్యవసాయదారుల పారిశ్రామికీకరి

వ్యవసాయం వచ్చి 25 సంవత్సరాలవుతున్నా గతంలో వ్యవసాయం లాభదాయకం కాక పోవటానికి ప్రభుత్వం వ్యవసాయదారుల మీద విధిస్తున్న ప్రత్యక్ష పరోక్ష పన్నులే కారణమని, అందువల్ల భూమి శిస్తు రద్దు చేసి రైతులపై పన్నుల భారాన్ని తగ్గించేందుకు పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేయబడింది.

పేదలకు, చెరుకు ఉత్పత్తిదారుల రక్షణ కోసం ఎప్పటికి డ్యూటీలు కనిసం బదవ వంతైనా ఒక ప్రత్యేక విధిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

వ్యవసాయ భూములపై పరిమితులు విధించినట్లుగానే పట్టణపు ఆస్తులపై కూడా పరిమితులు విధించాలని అలా విధించేటప్పుడు పట్టణ ఆస్తులు, వ్యవసాయభూముల ధరలనుసరించి లేదా కాకుండా గ్రామీణ పట్టణ ఆస్తుల మధ్య సమధర్మం పాటించాలని స్వతంత్ర పార్టీ కోరుతోంది. వ్యవసాయదారులకు తక్కువ పన్నులు ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో ప్రత్యేక సహకార సంస్థల స్థాపన ఏర్పాటు చేయాలి. కౌలుదారీ చట్టాన్ని కౌలుదారులకు, కౌలుచేసే భూహక్కుదారులకు కూడా లాభదాయకంగా పుండే విధంగా సవరించాలి. భూమి అమ్మేటప్పుడు కౌలుదారు కొనకపోతేనే యితరులకు అమ్మాలి. కపులుదార్లు సట్టాదార్లుగా మారే చట్టాన్ని ప్రభుత్వం తెచ్చేటప్పుడు మొట్ల మొదట తమ భూమిని తాము సాగు చేసుకొనే అవకాశం రైతులకు యివ్వాలి.

సమాజ కళ్యాణానికి పండరి శ్రమదానం

డెబ్బై సంవత్సరాలకు పైబడ్డ వృద్ధులు గర్భిణి స్త్రీలు, 15 సంవత్సరములలోపు పిల్లలు తప్ప మిగతా వారందరు గ్రామ కళ్యాణ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి.

గృహపరిశ్రమలు చేతివృత్తులు

గ్రామాల్లో పది మందికన్నా ఎక్కువ మందికి ఉద్యోగాన్ని యిచ్చే గృహ పరిశ్రమలకు తగిన ప్రత్యాహం రక్షణ ఏర్పాట్లు చేయాలి. తమకు తాము స్వతంత్రంగా ఉద్యోగ అవకాశాన్ని ఏర్పాటు చేసుకొని యితరుల మీద ఆధారపడకుండా ఆర్థిక స్వాతంత్ర్యంలో నిర్వహించుకొనే పరిశ్రమలకు పూర్తి ప్రోత్సాహం అందజేయాలి అని యీ ప్రణాళికలో పేర్కొన్నారు.

పరిపాలనలో పొదుపు ఏర్పాటు కావాలని చమకరకం యిండ్లకు కష్టంలో స్వల్ప జీతాలు వారికి యివ్వాలని కోరారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో రెండవ పుట్లం, వంశధార, పోలవరం, శ్రీశైలం పవర్ ప్రాజెక్టు, సాంపేట వరకు నీటిపారుదల అవకాశాల కోసం రామపాదసాగర్ ప్రాజెక్టు, పాపికొండ ప్రాజెక్టు, నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టుల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని యీ ప్రణాళికలో కోరారు.

రైతు కూలి ప్రజారాజ్యం

రైతు కూలీ ప్రజా రాజ్య స్థాపనలోనూ, కార్మిక, కర్షక, కళాకార్, బుద్ధి జీవుల కోరిక నిర్వహించబడే నిర్మాణాత్మక కార్యక్రమాల్లోను స్వతంత్ర పార్టీకి పూర్తి విశ్వాసం పుందని రైతాంగాన్ని, రైతులు, కూలీ, కళాకారులను, కార్మికులను, ఉద్యోగస్తులను దీపికి చేసే ప్రభుత్వాలను అభివృద్ధి నిరోధక శక్తులను స్వతంత్ర పార్టీ ఎప్పుడూ ప్రతిఘటిస్తూ పోరాడుతామని యీ ప్రణాళికలో స్పష్టంచెయ్యబడింది.

ఆఫ్రికా సమస్యలపై మండలిలో ప్రతిష్టంభన

చర్చల కొనసాగింపునకు నిర్ణయం: వెంటనే వోటింగు జరిపించడానికి రష్యా విఫల యత్నం

అడిస్ అబాబా, ఫిబ్రవరి 4: ఆఫ్రికా సమస్యలపై వచ్చిన క్లిష్టమైన తీర్మానాల గురించి మరింతగా సంప్రతింపులు జరగడం అవసరమని భద్రతా మండలి నిర్ణయించింది. వీటిపై వెంటనే వోటింగు జరగాలని రష్యా పట్టుపట్టినా ప్రయోజనం లభించలేదు.

రొడీషియా, నైరుతి ఆఫ్రికాలపై వచ్చిన తీర్మానాలలో పనరేదని సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి జాకబ్ మాలిక్ విమర్శించారు. మండలి నేడు తిరిగి సమావేశమై ఎలాంటి జాగులేకుండా వోటింగు తీసుకోవాలని ఆయన చెప్పారు.

జాకబ్ మాలిక్ సూచనను ఆఫ్రికన్ సభ్యులు వ్యతిరేకించారు. తీర్మానాలపై మరి కొంత చర్చ జరగాలని వారు కోరారు.

రొడీషియాపై బ్రిటిష్ ప్రతిపాదనలు నిరాకరించాలన్న తీర్మానం వోటింగుకు వచ్చినప్పుడు బ్రిటన్ వీటో చేయవచ్చునని భావిస్తున్నారు.

ఎరువులఅతివాడకంవల్ల ఆరోగ్యానికి ముప్పు

లోమ్, ఫిబ్రవరి 4: ఎరువులను అతిగా వాడటం మనిషి ఆరోగ్యానికి చెరుపు చేయవచ్చునని, అతడు నివసించే వాతావరణాన్ని కలుషితం చేయవచ్చునని శాస్త్రజ్ఞులబృందం ఒకటి హెచ్చరిక చేసింది.

అయితే ప్రపంచంలోని పేద దేశాలలో ఎరువులను ప్రవేశపెట్టడం పైరు పచ్చ విప్లవం అనేది సంభవించడానికి ప్రధాన కారణం అని తమ బృందం తెల్పింది. పెట్రోలియం విశ్వవిద్యాలయంలోని ఎగోనవా ప్రొఫెసర్ శ్రీ రాబర్ట్ ఏ. అల్బర్ట్ ఈ బృందానికి నేతృత్వం వహించారు.

ఎరువుల వాడకం వల్ల కూరగాయలు, పశుగ్రాసం కలుషితం అవుతున్నాయని, అందువల్ల కొంతమంది పిల్లలు మరణించగలరని ఫిర్యాదులు వచ్చిన ఫలితంగా శాస్త్రజ్ఞుల బృందం ఈ విషయంపై తయారు చేసింది.

కూరగాయలు, పశుగ్రాసం విషపూరితం మారితే మారవచ్చునని, అయితే అందుకు ఇతర కారణాలు ఉండవచ్చునని శాస్త్రజ్ఞుల బృందం అభిప్రాయపడింది.

ప్రపంచ ఆహారసంస్థ ఈ పరిశోధనను ఆదరించింది.

ఎరువులను అతిగా వాడటం వల్ల నీళ్ళు పాడై పోవచ్చునని, మనిషి ఆరోగ్యానికి, వాతావరణానికి ముప్పు కలుగవచ్చునని సూచించే నివేదికను కొంత కనుడిందని పాతిక మంది సభ్యులు కల ఈ శాస్త్రజ్ఞుల బృందం తెల్పింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 4: కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే ఈనెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటలకు బెంగుళూరునుంచి ఇక్కడకు వస్తున్నారు. ఇక్కడ రెండు రోజులపాటు ఉండి అయన ఈ నెల 13 వ తేది సాయంత్రం 6 గంటలకు విమానంలో ఢిల్లీ వెడతారు. బెంగుళూరు, కొచ్చిన్, కొట్టాయం, తెక్కడి, త్రివేంద్రంలో పర్యటించే నిమిత్తం ఈనెల 7 వ తేదీన ఢిల్లీనుంచి బయలుదేరుతున్నారు.

రాజకీయవాదులు ఎదుర్కొనే పరీక్షలు

మద్రాసు, ఫిబ్రవరి 4: విద్యార్థులకు పరీక్షలు ఎలాంటివో రాజకీయ వాదులకు ఎన్నికలు అలాంటివని కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం చమత్కరించారు.

ఇక్కడ కేంద్ర తోళ్ల పరిశోధన సంస్థలో ఏర్పాటైన వాలోత్సవాలను ప్రారంభించడానికి జనవరి 31 వ తేదీన రాలేకపోయినందుకు క్షమాపణ చెప్పుకుంటూ, ఎన్నికల వ్యవహారాలమూలంగా తాము ఢిల్లీలో ఉండిపోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

కేంద్ర తోళ్ల పరిశోధన సంస్థ ఆవరణలో నిర్మించబడిన హాళ్లకు శ్రీ సుబ్రహ్మణ్యం విస్తృత ప్రారంభోత్సవం జరిపారు.

—o:o—

పడవ తలక్రిందై శరణార్థి కుటుంబంలో ఆరుగురి మరణం

24-పరగణాలలో

పాసనాబాద దుర్ఘటన

కలకత్తా, ఫిబ్రవరి 4: మొన్న అర్ధరాత్రి గడచిన తరువాత కొంత సేపటికి, 24—పరగణాల జిల్లాలోని, పాసనాబాద్ పెర్రీక్రాసింగ్‌వద్ద 17 మంది బంగ్లాదేశ్ శరణార్థులను తీసుకొని వెడుతున్న పడవ ఒకటి తలక్రిందులైన ఫలితంగా, ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు నీటిముంగిపోయారు. అక్కడి స్థానికులైన ప్రజలు, పోలీసులు 11 మందిని రక్షించారు. నిన్న ఇక్కడి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి ఈ సమాచారం అందింది.

మునిగిపోయిన కుటుంబంలో తల్లి, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు, ఒక మనుమడు వున్నారు.

పడవ తరువాత కనిపించినమీదట వారి దేహాలను పడవ క్యాబిన్‌లోనుంచి వెలికితీశారు.

—:o:—

సైగాన్‌లో జాతీయ ప్రభుత్వం

పారిస్ చర్చలలో

కమ్యూనిస్టుల ప్రతిపాదన

పారిస్, ఫిబ్రవరి 4: సైగాన్ ప్రభుత్వ అధ్యక్షుడు గుయెన్‌వాన్ థియు వెంటనే రాజీనామా చేయాలని, అమెరికా దళాలను పూర్తిగా ఉపసంహరించడానికి ఖచ్చితమైన తేదీని నిర్ణయించాలని దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన పారిస్ శాంతి సంభాషణలలో ప్రతిపాదించింది.

సైగాన్ ప్రభుత్వం కాక అధ్యక్షుడు థియు మాత్రమే రాజీనామా చేయాలని కోరడం ఇదే ప్రథమం.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఇటీవల చేసిన శాంతి ప్రతిపాదన నిరాకరించిన తర్వాతకమ్యూనిస్టులు పై విధంగా కొత్త ప్రతిపాదనలు చేశారు.

థియు అధ్యక్ష పదవినుంచి వైదొలగితే సైగాన్ ప్రభుత్వాధికారులతో, దక్షిణ వియత్నామ్‌లో జాతీయ ప్రభుత్వం ఏర్పాటు గురించి తాము చర్చించగలమని జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధులు అన్నారు.

—:o:—

మాంటిసోరి ఉన్నత పాఠశాల 14 వ వార్షికోత్సవం 5 వ తేది సాయంత్రం 4 గంటలకు పాఠశాల ఆవరణలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ వి. రామచంద్రన్ అధ్యక్షత వహిస్తారు. కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎన్. వెంకటస్వామి ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రలో ప్రధాని పర్యటన సమాప్తం

(1 వ పేజీ తరువాయి)

కొంత వుందగమనమే ఉన్నది.

ప్రశ్న: ఈ వందగమనానికి కారణం?

సమాధానం: కారణాలు అనేకం. ప్రజలు పేర్కొన్నారు. ప్రభుత్వాలు కూడా ప్రజాప్రయోజనాన్ని గమనించి అప్రమత్తంగా వర్తించగలవు.

ప్రశ్న: కాంగ్రెసు పక్షానికి బయట ఉన్న వారికన్నా కాంగ్రెసు పక్షంలో ఉన్నవారే భూమి సంస్కరణలకు అడ్డుపడుతున్నారనేనా?

సమాధానం: రెండూ కావచ్చు.

ప్రశ్న: అట్టి వారిని మార్చడానికే కదా మీ కార్యక్రమం ప్రారంభమైంది?

సమాధానం: దేశంలో సంస్కరణలకు తగిన వాతావరణం కల్పించాలి, దానికి అంతా తోడ్పడాలి నాయొక్క పద్ధతి.

ప్రధాన మంత్రి ఈ నెల మధ్యాహ్నం 1—15 గంటలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడి నుండి ఢిల్లీ వెళ్లారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరా నిషేధం

అన్ని దేశాలు గట్టిగా అమలుపరచాలని భద్రతామండలిలో భారత్ తీర్మానం

అడిస్‌అబాబా, ఫిబ్రవరి 4: దక్షిణాఫ్రికాపై విధించబడిన ఆయుధాల సరఫరా నిషేధాన్ని అన్ని దేశాలు గట్టిగా పాటించాలని కోరుతూ ఇక్కడ జరుగుతున్న భద్రతా మండలి సమావేశంలో భారత్, యుగోస్లావియాలు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాలి.

పోర్టుగీయా ప్రభుత్వానికి అన్ని రకాల సైనిక సహాయాన్ని నిరాకరించాలని ఈ తీర్మానంలో కోరారు.

దక్షిణాఫ్రికా సమస్యపై మండలి తీర్మానాల అమలుకు మార్గాలు అన్వేషించడానికి ఒక ఉప సంఘాన్ని నియమించాలని, ఈ సంఘం తన నివేదికను వచ్చే ఏప్రిల్ 30 తేదీలోగా సమర్పించాలని ఈ తీర్మానంలో కోరబడింది.

ఆఫ్రికన్ దేశాల తరపున భారత్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించింది. నైరుతిఆఫ్రికా (నామిబియా)పై రెండు తీర్మానాలు, పోర్చుగల్‌పై ఒక తీర్మానం నిన్నటి సమావేశంలో ప్రతిపాదించబడినవి.

రొడీషియా సమస్యపై బ్రిటన్ చేసిన ప్రతిపాదనలను నిరాకరించాలని కోరుతూ సోమాలియా ఒక తీర్మానం ప్రతిపాదించింది.

తీర్మానాన్ని సోమాలియా, లిబి, సూడాన్‌లు కలసి ప్రతిపాదించినా ఆఫ్రికన్ దేశాల సంఘీభావ సంస్థ పూర్తి మద్దతు దీనికి కలదని సోమాలియా విదేశాంగ మంత్రి రోబా ఆర్టె ఘాలిబ్ చెప్పారు.

ఆఫ్రికన్లు భాగస్వాములు కాని ఏ పరిష్కారాన్నయినా తాము ఆమోదించబోమని, బ్రిటన్ ప్రతిపాదనలు పూర్తి అనుచితంగా కలవని ఆయన విమర్శించారు.

—:o:—

అవతార్ మెహర్‌బాబా 78 వ జయంతి ఉత్సవాలు విజయవాడలోని మెహర్ ఎబోడ్‌లో 5 వ తేదీనుండి 25 వ తేదీవరకు నిర్వహింపబడుతాయి. 5 వ తేది సాయంత్రం 6 గంటలకు డాక్టరు శంకర శ్రీ రామారావు ప్రారంభోత్సవం చేస్తారు.

మేఘాలయలో అఖిల పార్టీ మహాసభ, కొత్త కాంగ్రెస్ పొత్తు

షిల్లాంగ్, ఫిబ్రవరి 4: మేఘాలయ శాసన సభకు జరిగే ఎన్నికలలో అధికారపక్షమైన అఖిల పార్టీ కొండ నాయకుల మహాసభ, కొత్త కాంగ్రెస్ ఎన్నికల పొత్తును కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం రాష్ట్రానికి గల 80 స్థానాలలోను 11 స్థానాలు కొత్త కాంగ్రెస్‌కు అభిస్తాయి.

ముఖ్యమంత్రి కెప్టెన్ విలియంసన్‌సంగ్మా, ఆయన మంత్రివర్గ సభ్యులు ఐదుగురు, సభాపతి శ్రీ ఆర్. ఎన్. శైలంగటలకు అఖిల పార్టీ కొండ నాయకుల మహాసభ టిక్కెట్లు ఇవ్వారు.

—:o:—

బంగ్లాదేశ్‌కు త్వరలో పెక్కు దేశాల గుర్తింపు

బాన్, ఫిబ్రవరి 4: బంగ్లాదేశ్‌ను పశ్చిమ జర్మనీ త్వరలో గుర్తించగలదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కార్ల్ మోర్స్ నిన్న రాత్రి టెలివిజన్ కార్యక్రమంలో చెప్పారు.

ఆ వెంటనే బ్రిటన్, స్కాండినేవియా దేశాలు కూడా బంగ్లాదేశ్‌ను గుర్తించగలవని ఆయన తెలిపారు.

ఆ తర్వాత బెల్జియం, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్‌లు గుర్తిస్తాయన్నారు. కాని ఇటలీ, ఫ్రాన్సులు కొంతకాలం వేచియుండగలవని తాము భావిస్తున్నామని పశ్చిమజర్మనీ మంత్రి అన్నారు.

టిక్కెట్ లభించక పార్టీనుంచి రాజీనామా

గుజరాత్ మాజీమంత్రి జె దీప్‌సింగ్‌జీ చర్య

అహ్మదాబాద్, ఫిబ్రవరి 4: గుజరాత్ శాసన సభకు జరిగే ఎన్నికలలో టికెట్ లభించని మాజీ మంత్రి శ్రీ జైదీప్‌సింగ్‌జీ కాంగ్రెస్ పార్టీనుంచి రాజీనామా చేశారు. బరియా స్థానానికి తాము పోటీ చేయదలచినట్లు ఆయన ప్రకటించారు.

శ్రీ జైదీప్‌సింగ్‌జీ కాంగ్రెసులో చేరే ముందు మూడు పార్టీలు—స్వతంత్ర, ప్రజా పరిషత్తు, సంస్థా కాంగ్రెసు మారారు.

బంగ్లాదేశ్‌కు 1.5 లక్షల టన్నుల ధాన్యం; 40 వేలటన్నులయూరియా

—భారత్ సరఫరా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: వచ్చేమూడు నెలలలోను బంగ్లాదేశ్‌కు ఒకటిన్నర లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఇవ్వడానికి భారతదేశం హామీ ఇచ్చింది.

**బంగ్లాదేశ్‌లో కొత్తపంట వచ్చేవరకు గల దిక్కు దీనితో త

తిరుపతి స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక

ప్రధాని రాక సందర్భంగా ప్రజల విరుత్సాహం

తిరుపతి, ఫిబ్రవరి 4: గత మధ్యంతర విన్నికలలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడకు వచ్చిన సందర్భం 80 వేలమంది ప్రజలు ప్రధానిపై సంగం విసిరటానికి రాగా యీసారు 15 వేల మందికి మించి తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన బహిరంగ సభకు రాలేదు.

ప్రజలు ఎక్కువ ఉత్సాహం చూపినట్లు కనుపడలేదు. పిలుల వెంట స్వాగత తోరణాలు కూడా నామ మాత్రంగా ఏర్పాటు చేశారు కాని లుంబినివరకు చేసినంత ఉత్సాహంగా స్వాగత తోరణాలను అమర్చటం జరుగ లేదు.

తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక క్రైస్తవ అభ్యర్థిని ఎంకి కనేయటం వలన ఈ విధమైన నిరసన వ్యక్తం చేయబడింది. స్థానిక పిర్గ్రీ ప్రముఖులను నిర్లక్ష్యం చేసి, ఒక యూనివర్సిటీ తొలిసంవత్సరం విద్యార్థికి తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని టా ఖుంటటం జరిగింది.

ప్రధానమంత్రి లుంబా విషయంలో విజ్ఞప్తి చేయాలనుకొన్న వారికి జిల్లా అధికారులు అనుమతిని ఇవ్వలేదు. (స్వ.వి)

గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ రిపబ్లిక్ దినోత్సవం నాడు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో 'జై జవాన్ స్టాల్'కు ప్రారంభోత్సవం చేశారు. ఇండియా టొబాకో కంపెనీ విరాళంగా ఇచ్చిన ఈ స్టాల్‌ను జవాన్ సత్యనారాయణకు గవర్నర్ అందజేశారు.

బ్రెజ్నేవ్, కొసిగిన్‌లతో అన్వర్ సాదత్ చర్చలు

రష్యా, ఈజిప్టుల మధ్య స్నేహాభివృద్ధికి కృతనిశ్చయం

మాస్కో, ఫిబ్రవరి 4: గత యేడాదిలో కుదుర్చుకున్న స్నేహ, సహకార ఒప్పందానికి అనుగుణంగా ఉభయ దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధి చేసుకోవాలని రష్యా, ఈజిప్టు అంగీకరించాయి.

ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న ఇక్కడ సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్‌తోను, ప్రధాని అలెక్సీ కొసిగిన్‌తోను సంభాషణలు జరిపారు.

రష్యా, ఈజిప్టుల మధ్య సంబంధాల గురించి పశ్చిమ ఆసియాలో ఇటీవల చెలరిగిన ఉద్రిక్త స్థితి గురించి వీరు ప్రధానంగా చర్చించారని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

సంభాషణలు స్నేహ, సుహృద్భావ వాతావరణంలో జరిగినవి.

చర్చలలో సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికో, రక్షణ మంత్రి ఆండ్రి గ్రెచ్కో కూడా పాల్గొన్నారు.

—:o:—

మంత్రుల అభ్యర్థిత్వం సమస్యపై కాంగ్రెసు అధ్యక్షుని నిర్ణయం

హైదరాబాద్‌లో ప్రధాని స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ నుంచి కాంగ్రెసు పక్షాన రాష్ట్ర శాసన సభకు పోటీచేయదలచిన మంత్రులు, మాజీ మంత్రుల గురించిన నిర్ణయం కాంగ్రెసు అధ్యక్షులు ప్రకటించవలసి వున్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి శ్వాగ్ర హైదరాబాద్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ఈ మంత్రుల పేర్లు, మాజీ మంత్రుల పేర్లు, ఎవరు పోటీ చెయ్యాలో బయట పెట్టకుండా వారికి వ్యథ, వూహాగానాలకు తావు ఎందుకు ప్రధానమంత్రి ఇస్తున్నారన్న ప్రశ్నకు ప్రధానమంత్రి ఇలా అన్నారు.

నా వల్ల దోషం లేదు. కాంగ్రెసు అధ్యక్షుల దగ్గరే జాబితా వుంది. ప్రకటన చేయవలసింది వారే, అంటూ ప్రధానమంత్రి ఒక మందహాసం చేశారు.

శ్రీమతి గాంధిపై ఏడు కొండలవాని ప్రభావం

వాజపాయ్ వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న తిరుపతిలో చేసిన ప్రసంగంపై అఖిల భారత జనసంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ అటల్ బిహారి వాజపాయ్ వ్యాఖ్యానిస్తూ, శ్రీమతి గాంధి తిరుపతి వెళ్ళి తమ పార్టీ విజయానికి, దేశప్రగతికి ఏడుకొండల స్వామి ఆశీస్సులు కోరడాన్నిబట్టి తిరుపతి దేవుడు నిజంగా సర్వ శక్తిమంతుడని, దేవుడంటే నాకు నమ్మకం లేదని లండన్‌లో ప్రకటించిన శ్రీమతి గాంధి మనసు కూడా మార్చాడని ఋజువు అవుతున్నదని పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌కు పెక్కు దేశాల గుర్తింపు

(1వ పేజీ తరువాయి)

ప్రతిపత్తిగల దేశంగా నార్వే గుర్తించినట్లు నేడు వోస్లోలో అధికారికంగా ప్రకటించబడింది.

ఈ విషయాన్ని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖకు నార్వే విదేశాంగమంత్రి టెర్జిగాం ద్వారా తెలియజేశారు.

బ్రిటిష్ ప్రభుత్వం గుర్తింపు

డబ్లిన్, ఫిబ్రవరి 4: బ్రిటిష్ ప్రభుత్వం నేడు అధికారికంగా బంగ్లాదేశ్‌ను గుర్తించింది.

ఇక్కడ విదేశీ వ్యవహారాల శాఖ ఈ ప్రకటన చేసింది.

బా[illegible]ర్తింపు

బంగ్లాదేశ్ రిపబ్లిక్‌ను పశ్చిమజర్మనీ ప్రభుత్వం నేడు లాంఛనప్రాయంగా గుర్తించింది. బోన్— డాకాల మధ్య రాయబారి స్థాయి దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవాలనుకు సంసిద్ధత తెలిపింది.

డాకాలోని జర్మన్ దౌత్య ప్రతినిధి శ్రీ ఆర్. ఎండర్స్ నేడు ఈ మేరకు ఒక పత్రాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అందజేశారు.

ఆ పత్రంలో ఇలా పేర్కొనబడింది: పశ్చిమ జర్మనీ దౌత్య ప్రతినిధి బంగ్లాదేశ్ ప్రజా రిపబ్లిక్ విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు అభినందనలు తెలుపుతూ, బంగ్లాదేశ్ ప్రజా రిపబ్లిక్‌ను అంతర్జాతీయ న్యాయసూత్రాల కింద ఒక దేశంగా పశ్చిమ జర్మనీ గుర్తిస్తున్నట్టు ఆ మంత్రిత్వ శాఖకు తెలియజేస్తున్నారు. రాయబారి స్థాయిలో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవాలని బంగ్లాదేశ్ ప్రజా రిపబ్లిక్‌కు పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

బంగ్లాదేశ్ ప్రభుత్వం నట్లు పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తన గౌరవ ప్రపత్తులను వ్యక్తం చేస్తున్నది.

వెనెజువెలా అధ్యక్షుడిగా పెరెజ్

కరాకస్, ఫిబ్రవరి 4: వెనెజువెలా అధ్యక్షుడిగా కార్లోస్ ఆండ్రెస్ పెరెజ్ ఎన్నికయ్యారు. ఆయన ఆదివారం పదవీ స్వీకారం చేస్తారు.

మైలవరం, కంకిపాడు, విజయవాడ పడమరకు నామినేషన్లు

విజయవాడ, ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ శాసనసభకు విజయవాడ పశ్చిమ నియోజక వర్గం నుండి ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను మున్సిఫ్ కమిషనర్ శ్రీ ప్రసాదరావు ముందు దాఖలు చేశారు.

శ్రీయుతులు మహమ్మద్ నూరుల్లా, రాచర్ల చంద్రశేఖర్, జాఫర్‌షరీఫ్ గారలు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

సబ్ కలెక్టరు కార్యాలయంలో మైలవరం నియోజక వర్గానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వసుమోలు వెంకటరావు కంకిపాడు నియోజక వర్గానికి శ్రీయుతులు మైనేని లక్ష్మణస్వామి నామినేషన్లు దాఖలు చేశారు.

రాజమండ్రి లోక్‌సభ నామినేషన్లు

రాజమండ్రి, ఫిబ్రవరి 4: రాజమండ్రి జనరల్ నియోజకవర్గానికి రిటర్నింగ్ ఆఫీసర్ ముందు ఈ క్రిందివారు తమ నామినేషన్లు దాఖలు చేశారు. శ్రీ బత్తుల పల్లిబార్జున రావు (కొత్త కాంగ్రెస్) జి. ఎస్. దాలాజీదాస్ (మార్క్సిస్టు). బూరుగుపూడి జనరల్ నియోజకవర్గానికి శ్రీ కె. రాజచంద్రరావు (కొత్త కాంగ్రెస్) కడియం షెడ్యూల్డు కులాల నియోజకవర్గానికి శ్రీ యాళ్ళబాబూరావు (ఇండిపెండెంటు) మొదటి రెండు నామినేషన్లు మునిసిఫ్ కమిషనర్ శ్రీ శ్రీరాములు ముందు, మిగతా రెండు సబ్ కలెక్టర్ శ్రీ ఉజ్జ్వల్‌కాంత్ రే ముందు దాఖలు చేయబడినవి.

భారత్—బంగ్లా ప్రధానుల సమావేశం

(1వ పేజీ తరువాయి)

ఆఫీసర్) కూడా వుంటారు.

సేక్ కెండవ కుమారుడు జమాల్ ఈ వరకే యిక్కడకు వచ్చివున్నారు. ప్రవరం అంటెగెట్టిని సేక్‌సలీమణి సేక్‌తోబాటు యిక్కడకు రావడానికి నిరాకరించారు.

1954 లో తూర్పు పాకిస్తాన్ ముఖ్య మంత్రి శ్రీ ఫజ్లుల్‌హక్‌తో కలకత్తా వచ్చిన తరువాత సేక్ యిక్కడకు రావడం యిదే తొలిసారి. శ్రీ ఫజ్లుల్‌హక్ మంత్రివర్గంలో సేక్‌సహకార, వ్యవసాయ శాఖల మంత్రిగా పని చేశారు. సేక్ యిక్కడ అయిదు సంవత్సరాలపాటు కళాశాల విద్యార్థిగా గడిపారు.

టాగోర్ సంగీత సాహిత్యాలు అభిమాని అయిన సేక్ శాంతి నికేతన్ సందర్శించవలసివారు. గాని వ్యవధి చేయడమ ఈ సారి ఆయన పర్యటనలో ఆ కార్యక్రమం చేర్చబడలేదు.

అయితే రాజభవన్‌లో జరిగే సభలో కలకత్తా ప్రెస్‌క్లబ్ వారు అయనకు టాగోర్ గ్రంథాలను, రవీంద్రసంగీత రికార్డులను అందజేస్తారు.

కాకినాడ సీటుకు అభ్యర్థి నిర్ణయం తీరు

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెసు కార్యకర్తల విమర్శ

కాకినాడ, ఫిబ్రవరి 4: కాంగ్రెసులో ఏమీ సంబంధంలేని ఎవరికీ తెలియని ఒక వ్యక్తిని కాంగ్రెసు తరపున కాకినాడ నియోజకవర్గం అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు, నిన్న సాయంకాలం ఇక్కడ కళాపాంకటరావు కాంగ్రెసు భవనంలో జరిగిన పట్టణ కాంగ్రెసు కార్యకర్తల సభలో పలువురు వక్తలు కడు తీవ్రంగా విమర్శించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం, కాంగ్రెసులో ఎట్టి సంబంధము లేని వ్యక్తిని అభ్యర్థిగా నిర్ణయించినందుకు ఆవంతుపిస్తి వ్యక్తం చేస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

శ్రీయుతులు ధనకాశి రంగారావు, బెండ అప్పారావు, పెనుగొండ వీరభద్రరావు, నూకల రాధ, జ్యోతుల అప్పారావు, సలాది పాపారావు, పి. రామచంద్రరావు మాట్లాడారు. రిలో కొందరు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సమర్థించారు.

అసెంబ్లీకి పోటీ చేసే రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల జాబితా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: రాష్ట్ర శాసనసభకు పోటీ చేసే 27 మంది అభ్యర్థుల పేర్లను రిపబ్లికన్ పార్టీ నేడు ప్రకటించింది. వీరిలో ఆరుగురు తెలంగాణా వారు.

ఈ జాబితాలోని వారిలో ఇద్దరు బి.వి. రమణయ్య (అల్లవరం), శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఎల్లారెడ్డి) పస్తుత సభ్యులు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఎం. ఎల్. ఏ.) ఈ జాబితాను పత్రికలవారికి విడుదల చేస్తూ, తెలంగాణా, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాలు ఉండాలన్న రిపబ్లికన్‌పార్టీ వైఖరిని పునరుద్ఘాటించారు. తెలంగాణా ప్రాంతంలోని తమ పార్టీ అభ్యర్థులు, తెలంగాణా ప్రజా సమితి సభ్యులుగా పోటీ చేయగలరని ఆమె చెప్పారు.

రాష్ట్ర రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుడు, ప్రస్తుత సభ్యుడు శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం— తూర్పు గోదావరి జిల్లా) ఆదే జిల్లాలోని నగరం నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేస్తారు.

అభ్యర్థుల జాబితా ఇది :—

హైదరాబాద్ జిల్లా:

మేడ్చల్— (రిజర్వుడు) :— శ్రీ శివ శంకరయ్య.

పరిగాబాద్— (రిజర్వుడు):— శ్రీ జి. రాములు.

నిజామాబాద్ జిల్లా

ఎల్లారెడ్డి (రిజర్వుడు):— శ్రీమతి జె. ఈశ్వరీబాయ్.

ఆదిలాబాద్ జిల్లా

ఆదిలాబాద్— శ్రీ కటోరి.

నల్గొండజిల్లా

దేవరకొండ— శ్రీ కుప్పుస్వామి.

మెదక్ జిల్లా

గజ్వేల్ (రిజర్వుడు):— శ్రీ మారుతిరావు.

తూర్పుగోదావరి జిల్లా

అల్లవరం— శ్రీ బి. వి. రమణయ్య.

అమలాపురం— శ్రీ వెంకటరత్నం.

చెయ్యేరు— శ్రీ పండు కృష్ణమూర్తి.

నగరం— శ్రీ బి. వి. రమణయ్య.

రాజోలు— శ్రీ పాముల ప్రకాశరావు.

కొత్తపేట— శ్రీ బి. జగన్నాథం.

ఆళ్ళచేవు— శ్రీ పెనుముల ధర్మరాజు.

తుని— శ్రీ ఎస్. సత్యం.

పశ్చిమ గోదావరి జిల్లా

కొవ్వూరు— శ్రీ సిహెచ్. వెంకన్న.

గోపాలపురం— శ్రీ ఇ. వెంకన్న.

అచంట— శ్రీ అల్. దిన వెంకటరావు.

పెదవేగి— శ్రీ టి. నరసింహం.

ఆచంట— శ్రీ జి. అరుణకుమార్.

పాలకొల్లు — శ్రీ ఎం. సంగీతరావు.

ఉండిలు— శ్రీ వాసి నాగేశ్వరరావు.

కృష్ణా జిల్లా

గుడివాడ— శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ.

పెడనలో— శ్రీ పి. రాఘవయ్య.

గుంటూరు జిల్లా

మేడూరు— శ్రీ సిహెచ్. సాధు.

యిగ్గిరాల— శ్రీ ఇరుగంటి బోడేశ్వర రావు.

గుంటూరు—1— శ్రీ కె. రామమ్మ.

తెనాలి— శ్రీ ఎ. ఫిలిప్.

—:o:—

అసెంబ్లీ ఎన్నికలలో రామరాజ్య పరిషత్ పోటీ: ప్రధాన కార్యదర్శి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో రామరాజ్య పరిషత్ పోటీ చేయ సంకల్పించినదని, రామరాజ్య పరిషత్ ప్రధాన కార్యదర్శి, పండిత రాజారామశాస్త్రి ప్రకటించారు.

పోటీ చేయగోరే అభ్యర్థులు, ఫిబ్రవరి 5వ తేదీ వరకు, తమను, శ్రీనివాసకుంజ, 4.4.39, జుల్ఫాన్‌బజార్ వద్ద కలుసుకొనవచ్చునని ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

వియత్నామ్ సమస్యపై కమ్యూనిస్టుల వైఖరిలో మార్పు

రోజర్స్ ప్రకటన: అమెరికా తన వైఖరిని కూడా సడలించుకోగలదని హామీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 4; పారిస్ సమావేశంలో దక్షిణ వియత్నామ్ జాతీయ విమోచన సంఘటన, హనోయ్ ప్రతినిధులు చేసిన ప్రకటనలలో కొత్త వైఖరి కనబడుతున్నదని అమెరికా విదేశాంగమంత్రి విలియమ్ రోజర్స్ చెప్పారు.

శ్రీ రోజర్స్ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ దక్షిణ వియత్నామ్ అధ్యక్షుడు గుయెన్‌వాన్‌థియు, కొత్త సార్వత్రిక ఎన్నికలకు మధ్య వ్యవధి రూపొందుతుందని హామీ యిచ్చారు. ఈ లోగా తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణానికి చర్యలు తీసుకోవచ్చునని అన్నారు.

కాని దక్షిణ వియత్నామ్‌కు పంపిన దళాలను పూర్తిగా ఉపసంహరించడానికి, ఆర్థిక, అయుధ సహాయాన్ని నిలిపివేయడానికి గాని తాము అంగీకరించబోమని రోజర్స్ పేర్కొన్నారు.

దీని అర్థం పూర్తి అజయమన్నా అంగీకరించడమే కాగలదన్నారు.

నిక్సన్ ప్రకటించిన అష్టసూత్ర శాంతి పథకాన్ని కమ్యూనిస్టులు పూర్తిగా నిరాకరించినట్లు తాము భావించడం లేదని, పైగా నిక్సన్ పథకంపై చర్చించడానికి వారు సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నదని అమెరికా విదేశాంగమంత్రి పేర్కొన్నారు.

తమ అష్టసూత్ర పథకం సంప్రతింపులకు అనువుగా కలదని సమ్ముతున్నామని, అయినా ఈ క్రింది మూడు అంశాలపై అమెరికా తన వైఖరిని సడలించుకోగలదని ఆయన తెలిపారు.

1.) సైగాన్ ప్రభుత్వ అధ్యక్షుడు థియు రాజినామాకు, కొత్త ఎన్నికల నిర్వహణకు మధ్య వ్యవధి వుండటం

2.) థియు రాజినామాకు, కొత్త అధ్యక్షుని ఎన్నికకు మధ్య కాలంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు.

3.) ఎన్నికల నిర్వహణ స్వతంత్ర సంస్థ ద్వారా జరగడం.

ప్రభుత్వోద్యోగులకు ముజీబ్ హెచ్చరిక

ఢాకా, ఫిబ్రవరి 4: కార్యాలయాలకు ఆలస్యంగా వస్తూ, లేదా పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ అధికారులపై, సిబ్బందిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోబడగలవని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్ హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగులు ఏలా పని చేస్తున్నదీ స్వయంగా చూడడానికి తాము వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు అప్పుడప్పుడు వెళ్ళ దలచినట్లు ఆయన నేడు జారీ చేసిన ఆదేశంలో పేర్కొన్నారు.

—:o:—

బెంగుళూరు కార్పొరేషన్ కాంగ్రెసు సభ్యులకు సంజాయిషీ నోటీసు

బెంగుళూరు, ఫిబ్రవరి 4: పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా, కిందటి వారం మేయరు ఎన్నికలలో ఎందుకు పాల్గొన్నారో కారణం చూపవలసిందిగా, బెంగుళూరు సిటీ కార్పొరేషన్‌లో, మేయరు శ్రీ ఎమ్. వి. తిమ్మారి, డెప్యూటీ మేయరు శ్రీ ఎన్. వెంకటలక్ష్మంతో సహా 21 మంది కవున్సిలర్‌లకు మైసూరు ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కమిటీ సంజాయిషీ నోటీసు—షో కాజ నోటీసు— జారీ చేసింది.

పార్టీ ఆదేశాన్ని తీవ్రంగా ఉల్లంఘించినట్లు ఆ నోటీసులో ఆరోపించారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ. 12.30 సా. 7.05

ఆంగ్లంలో వార్తలు: ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

ఆదివారం ఫిబ్రవరి 6

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

విశాఖపట్నం: 322.6 మీటర్లు

కడప: 333.3 మీటర్లు

సా.5.30 నుండి రా.10.30 వరకు

ఉ. 5.55 వందేమాతరం 6.04 మంగళ ధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 7.15 సంగీతశిక్షణ 7.30 అమరవాణి 7.45 లలిత సంగీతం 8.20 స్తుతిమాల 8.30 నేదునూరి కృష్ణమూర్తి 9.00 పదొబిక్ 9.30 చిత్రమాలిక.

మ. 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వాద్యమేళ 1.30 రంగవల్లి 2.10 బాలవినోదం 3.10 తాసిల్దారుగారమ్మాయి (సంక్షిప్త శబ్ద చిత్రం).

సా. 5.30 పద్మాగోపాలకృష్ణన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 అనగ అనగ 7.15 ఇల్లాలు—వారిలో 7.30 చిత్రసీమ 8.00 విజ్ఞాన ప్రగతి 8.10 ఈ మాసపు పాట 8.15 చిత్రసీమ 8.30 సమస్యాపూరణం 8.45 లలిత సంగీతం 9.15 రాగం, తానం, పల్లవి 10.00 విజయవాడ వరకు 0.30 జనగణమన.

హైదరాబాద్—బి

(217.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 లేడీస్ కళాశాల 7.35 కర్ణాటక సంగీతం 8.00 ఫిల్మ్‌గాన 8.20 పర్యేజు సుఖీభవంతు 9.00 పంజిక్ 10.02 సరస్వతి వీణ.

మ. 2.00 హాస్పిటల్‌కాల్ 2.30 ఖ్వాలియాన్.

సా. 5.30 హిందూస్తానీ సంగీతం 5.45 చిత్రసీమ 6.10 ఇంద్ర ధనుస్సు 6.40 పాశ్చాత్య సంగీతం 7.05 జానపద గీతాలు 7.50 ఫిల్మ్‌గాన 8.05 నాటిక 8.35 సుగం సంగీత్ 9.00 ఫిల్మ్‌గాన 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

విశాఖపట్నం 322.6 మీటర్లు

ఉ. 6.00 నుండి 9.15 వరకు

మ. 11.45 నుండి 4.10 వరకు

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 జేశభక్తి గీతాలు 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.20 లోహ్మాలిక్.

మ. 11.45 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 రంగవల్లి 2.10 అరుంధతి సర్కార్ 3.10 సంక్షిప్త శబ్ద చిత్రం.

సా. 5.30 హైదరాబాద్ వరకు 5.55 స్థానిక ప్రకటనలు 6.15 కుమారి మొక్క— బుర్రకథ 6.30 బుర్రకథ 7.15 పంట సీమలు 7.45 యువభారతి 8.30 సరస వినోదిని 9.15 రాగం, తానం, పల్లవి 10.00 భక్తిరంజని 10.30 జనగణమన.

మద్రాస్—ఎ

(416.7 మీటర్లు)

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీత శాస్త్రీయం 7.45 సంగీత సీటం 8.00 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 9.30 మెల్లిపై 9.45 పిల్లలకు.

మ. 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 సూర్యకాంతి 12.50 లలిత సంగీతం 1.00 పిరుంబిళ్ళపై 2.10 వీణ 3.04 నాటిక 4.04 ఎస్. రుక్మిణి 4.30 జి. ఎస్. తేజకన్.

సా. 5.04 ఎస్. రుక్మిణి 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 ప్రసంగం 6.45 చిత్రగానం 8.00 సుభద్రాకల్యాణం 9.15 శివ సుబ్రహ్మణ్యపిళ్ళై 10.30 హిందూస్తానీ సంగీతం 11.04 జనగణమన.

సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్

సాలార్ జంగ్ మ్యూజియం, హైదరాబాద్‌కు చెందినట్టి అర్థ పర్యవేక్షకులు వారు, దక్షిణ ఇండియాలోని పూర్వకాలపు పెయింటింగులు, చిత్ర వ్రాతప్రతులు, సాదా వ్రాతప్రతులు (ముఖ్యంగా తాళపత్రాలు గలవి), కంచుమరియు ఇత్తడి తరహా శిల్పఖండములు—సాంప్రదాయము మరియు గ్రామీణ శిల్పఖండముల వంటి శిల్ప ఖండములను ఎన్నుకొని భద్రపరుచుటకు తీసుకొనుటకు శిఫార్సుచేయుటకై 1972 ఫిబ్రవరి 26 వ తేదీ ఉదయం 11 గంటలకు గవర్నమెంటు మ్యూజియం, ఎగ్మూర్, మద్రాసు—8 యందు సమావేశము కాగలరు.

ఇట్టి ఖండములను అమ్ముటకు సిద్ధముగా నున్న వ్యక్తులందరు చెంబరు డైరెక్టర్, సాలార్ జంగ్ మ్యూజియం, హైదరాబాద్—2 (ఏ. పి.) వారికి ఆ విషయం వ్రాత మూలకముగా తెలియజేస్తూ, అందులో కూడా, తమవద్ద గల వస్తువుల సమగ్రమైన పట్టీలు, వాని వివిధ పర్యములు మరియు వాని కొమ్మమతులు తెలుపుచూ డైరెక్టరుకు తమ ఉత్తరము తేది 15 ఫిబ్రవరి 1972కి పంపకుండా చేరునట్లు పంపగోరడమైనది. స్వయంగా దక్షిణ ఇండియాకు చెందినట్టి వస్తువులు—రాతి, లోహ, కలప వస్తువులను మరియు స్వయంగా దక్షిణ ఇండియాకు చెందిన సంగీత పరికరములు, ఆయుధములు, ఉడుపులు ఎగైరాల విషయమై తెలుపబడినట్టియు తగినట్టియు ఆపర్యు ముఖ్యముగా గమనింపబడును.

మానవ జాతులకు సంబంధించిన శేష శిల్పములకు సంబంధించిన శేష జ్ఞాపకములు లను పోస్టు ద్వారా / స్వంతదారుని బాధ్యతపై మరియు ఖర్చులతో డైరెక్టర్, సాలార్ జంగ్ మ్యూజియం, C/o గవర్నమెంటు మ్యూజియం, ఎగ్మూర్, మద్రాసు—8 వారికి తేది 25 ఫిబ్రవరి 1972 నాడు ఉ: 10 మరియు సా. 5 గంటల మధ్య తప్పకుండా చేరునట్లు పంపవలెను. లేదా స్వయముగా మద్రాసు గవర్నమెంటు మ్యూజియం నందలి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతినిధిని తేది 25 ఫిబ్రవరి 1972 న అందజేయవలెను. ఈ శిల్పఖండముల పార్సిల్‌పై "అర్థ పర్యేస్ కమిటీ సమావేశమునకు శిల్పఖండములు" అని వ్రాయవలెను. పొదుగోలుకు నిమ్మకోబడు శిల్పఖండము లన్నియు ఆయా పార్టీలకు వారి స్వంత ఖర్చుల మీద మరియు బాధ్యత మీద వాపసు చేయబడును. మానవజాతికి సంబంధించినట్టి యథా శిల్పములకు సంబంధించినట్టియు ఖండములను ఆ యా పార్టీలు స్వయముగా 1972 ఫిబ్రవరి 27 వ తేదీన తప్పక తీసుకొని పోవలెను.

davp 791(4)/71

బావిపీరు శుభ్రంగా వుంచండి:

ప్రతి బావిపట్టునకు గోడ అవసరము. అది పిరమిడ్ సిమెంటుతో పటిష్టమైనదిగా బావిలో చొరబడుతూ భద్రపరిచి, బావినీటిని కలుషితము కాకుండా తుంచును. అందువలన నిరంతరమూ బావిపీరు పరిశుభ్రముగా నుండును.

పిరమిడ్ సిమెంటు శీఘ్రకాఠిన్యములో అధిక దృఢత్వమును పొందును. దీనియందు మెగ్నీసియా చాలా తక్కువగా నున్నది. అందువలన చప్రణములను (పట్టుతింగ్స్) తక్కువ వ్యవధిలో తొలగించి నిర్మాణకాలమును తగ్గించుకోవచ్చును. ఇవి దాఖలాలలో ISIవారు నిర్దేశించిన ప్రమాణములను అధిగమించియున్నవి.

పిరమిడ్

అంతర్నిర్మితమయిన దృఢత్వమునకు, పొదుపుకు పిరమిడ్ పెట్టినది పేరు

తయారుచేయువారు: పెన్నాం సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సిమెంట్‌నగర్ P.O. కడ్పా జిల్లా, ఆంధ్రప్రదేశ్ బ్రాంచీలు: బెంగుళూరు - కొచ్చిన్ - హైదరాబాద్ - కుర్లా - పెరంబూరు - నాసిక్ - పూనా - రాయపూర్

తల నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఒరిండియన్ ఫుట్ బాల్ ఆటగాడు నెవిల్ డిసౌజా అనాసిన్ వాడకందాడు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉండుదుంటాను', అని అతను అంటాడు.

బలీయమైనది ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే ఇతర నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుండి శీఘ్రతర నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది. ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, పళ్ళు నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి

Regd. User of TM: Goodlass Nerolac & Co. Ltd.

& పనాసుగ పని చేస్తుంది

ఆరోగ్యంగా వుండేం
సుకుమార్ దర్శకులు
డా రాయ్
(Govt. Regd.)
సెక్స్ స్పెషలిస్ట్
(గుప్తరోగ నివారణనిపుణులు) సంప్ర
సంప్రదింపు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

అందమునకు, వర్ణమునకు
నేషనల్స్
కాశ్మీర్ స్నో
మరియు
టాల్కమ్ పౌడర్
మరియు
లావెండర్
బ్రిలియంటైన్
• మరియు
దిల్ కుష్ అగరుబత్తి

తయారుచేయువారు:
ది నేషనల్ ట్రేడింగ్ కంపెనీ,
(మద్రాస్) మద్రాస్-32
Stronachs-NTJ Tel



ఇదిగో ఒక నిరపాయమైన తలనొప్పి బిళ్ళ!

అవేదన్
ఆశ్చర్యకరమైన ఎపెక్ గలది
(ఎన్-అసిటైల్-పి-అమినోఫెనాల్)

తలనొప్పి బిళ్లను వేసుకొనుటకు భయపడి మీరు ఎన్ని సార్లు తలనొప్పిని ఎక్కువ సేపు అనుభవించేరు?
అవేదన్ మీ తలనొప్పికి నిరపాయమైనది. ఎందుకంటే, దానిలో ఆశ్చర్యకరమైన ఎపెక్ ఉంది.
ఆశ్చర్యకరమైన ఎపెక్‌గల అవేదన్ తలనొప్పి, జలుబు హైలకు నిరపాయమైన, విశ్వసనీయమైన ఉపశమనమును కలిగిస్తుంది.

SARABHAI CHEMICALS
Shilpi HPMA 21/71 TEL.

దేశ రక్షణ నిధికి విరాళాలు

కృష్ణాజిల్లా లారీవోనర్సు అసోసియేషన్ విరాళం

విజయవాడ, ఫిబ్రవరి 4: కృష్ణాజిల్లా లారీ వోనర్సు అసోసియేషన్‌వారు రక్షణ నిధికిగాను 8 వేల రూపాయలు లారీ వోనర్సుకో ఆపరేటివ్ స్టోర్సు నికరలాభం నుండి సమర్పించారు. ఇందులో 5 వేల రూపాయలు ఎల్. టి. ఓ. ను, మిగతా 3 వేల రూపాయలు కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్‌కు సమర్పించారు. ఇదివరలో 10 వేల రూపాయలు ఈ సంఘంవారు రక్షణ నిధికి సమర్పించటం జరిగిందని, ఈ మొత్తంతో కలిపి మొత్తం 20 వేల రూపాయలు రక్షణ నిధికి సంఘం వారు సమర్పించటం జరిగిందని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కేశవరావు ప్రకటించారు. కో ఆపరేటివ్ స్టోర్సుకు ఈ సంవత్సరం 1 లక్ష రూపాయలు నికరలాభం రాగలదని ఆయన పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా సహకార సంస్థలు

కృష్ణాజిల్లాలోని నందిగామ మల్టీపర్పస్ సహకార సంఘం రు. 558, చిట్టిగూడూరు మల్టీపర్పస్ సహకార సంఘం రు. 200 లు, మల్లవోలు శ్రీ రామామల్టీ పర్పస్ సహకార సంఘం రు. 500 లు, కంచాకోడూరు మల్టీ పర్పస్ సహకార సంఘం రు. 200 లు, కోడూరు వేణుగోపాల లార్జిసైజు సహకార సంఘం రు. 558, శ్రీకాకుళం ఆంధ్ర నాయక లార్జిసైజు సహకార సంఘం రు. 1000 లు, రామరాజుపాలెం, మల్టీ పర్పస్ కో—ఆపరేటివ్ సొసైటీ రు. 200లు, సీతారామపురం మల్టీపర్పస్ కో—ఆపరేటివ్ సంఘం రు. 250, నందమూరు లార్జి సైజ్డ్ కో—ఆపరేటివ్ సంఘం రు. 558, చిన్నావురం మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ రు. 400 లు, కప్పలదొడ్డి మల్టీపర్పస్ కో—ఆపరేటివ్ సొసైటీ రు. 200 లు, జంటుమిల్లి రూరల్ బ్యాంకు రు. 1116 లు, లంకమల్లి మల్టీపర్పస్ కో—ఆపరేటివ్ సొసైటి రు. 400 లక్ష్మీపురం మల్టీపర్పస్ కో—ఆపరేటివ్ సొసైటీ రు. 200 లు, శివరాంపురం మల్టీపర్పస్ కో—ఆపరేటివ్ సొసైటీ రు.250 పురిటిగడ్డ మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ రు. 58, పెదప్రోలు మల్టీపర్పస్ కో—ఆపరేటివ్ సొసైటీ రు. 516 లు ఈ దిగువ మల్టీ పర్పస్ సహకార సంఘాలు మోపిదేవి రు. 1116లు, వి. కొత్త పాలెం రు. 1116 వాడపాలెం రు. 116, కమ్మవారిపాలెం రు. 558, పర్రచివర రు. 300, నాగాయ లంక రూరల్ బ్యాంకు రు. 1116, గుండు పాలెం గాంధి మల్టీ పర్పస్ కో—ఆపరేటివ్ సొసైటీ రు. 300, చిట్టిపాలెం మల్టీ పర్పస్ కో—ఆపరేటివ్ సొసైటి రు. 250, ఆకుమర్రు మల్టీపర్పస్ కో—ఆపరేటివ్ సొసైటీ రు. 116, చల్లపల్లి లార్జి సైజుకో—ఆపరేటివ్ సొసైటీ రు. 1000, బందరు కృష్ణా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు రు. 10,000 లు, బందరు డివిజనల్ కో—ఆపరేటివ్ అధికారి సిబ్బంది రు. 354లు రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

సహకార సిబ్బంది

తెనాలి కో—ఆపరేటివ్ డివిజన్‌లో గల సహకార సిబ్బంది, సహకార సంస్థలు రక్షణ నిధికి రు 40,666—31 లు విరాళంగా యిచ్చారు.

మన్నె చినవాగయ్య

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం శాసన సభ్యుడు శ్రీ మన్నె చినవాగయ్య రక్షణ నిధికి ఒకనెల అలవెన్సు రు. 350 లు యిచ్చారు. సమితి ఉపాధ్యాయులు రు. 80లు యిచ్చారు.

అంగలూరు

కృష్ణాజిల్లా అంగలూరు పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రక్షణనిధికి ఒక రోజు జీతం రు. 158 లు విరాళంగాఇచ్చారు. విద్యార్థులు రు. 280 లు విరాళంగాయిచ్చారు.

కనిగిరి సమితి

కనిగిరి సమితిలో దేశ రక్షణ నిధికి విరాళం యిచ్చిన వారి పేర్లు: శ్రీ ఆవుల వెంకటరెడ్డి ఉపాధ్యాయుడు పేరంగుడి పల్లె, శ్రీ పరవా గురులింగారెడ్డి సర్పంచ్ వీరుపారిపల్లె, శ్రీ పి. అల్లూరయ్య సర్పంచ్ చాకిరాల, శ్రీ పి. రామయ్య సర్పంచ్ నుచ్చుపాడ, శ్రీ నాగయ్య సర్పంచ్ పెదచెర్లోపల్లి, ఒక్కొక్కరు రు. 116 లు యిచ్చారు.

శ్రీ మిరియాల గురవయ్య సర్పంచ్ చిలం కూరు, శ్రీ జి. సిద్ధయ్య సర్పంచ్ చింతల పాలెం లు ఒక్కొక్కరు రు. 100లు యిచ్చారు.

శ్రీ మాలకొండయ్య సర్పంచి తలకొండ పాడు, శ్రీ పి. కోటమ్మ సర్పంచ్ బొమ్మిరెడ్డి పల్లెలు రు. 70 ల చొప్పున యిచ్చారు.

శ్రీ రడ్డెవూడి వెంకటరెడ్డి, ఉపాధ్యాయుడు, శ్రీ చింతం వెంకటరెడ్డి ప్రధానోపాధ్యాయుడు, శ్రీ ఎ. తిరుపాలురెడ్డి ఉపాధ్యాయుడు, శ్రీ సూరసాని వెంకటయ్య ప్రధానోపాధ్యాయుడు, శ్రీ శరభారెడ్డి సర్పంచ్ చట్టుపల్లి, తాళ్లూరు సర్పంచ్ శ్రీ లక్ష్మయ్య భాతంవారిపల్లె. లు ఒక్కొక్కరు 58 రూపాయల చొప్పున యిచ్చారు.

గుడివాడ

గుడివాడ పురపాలక సంఘం సిబ్బంది రు. 300 లు, పొట్టి శ్రీరాములు మునిసిపల్ ఉన్నత పాఠశాల సిబ్బంది రు. 618 లు, ఆపాఠశాల విద్యార్థులు రు.132.10లు, మునిసిపల్ అప్పర్ ప్రైమరీ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రు. 1061 లు, గోనుగుంట్ల వెంకటసుబ్రహ్మణ్యగుప్తా, బేతవోలు సిబ్బంది రు. 297 లు రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

నర్సీపట్నం

నర్సీపట్నం సబ్‌కలెక్టరు కార్యాలయసిబ్బంది వారు రక్షణ నిధికి ఒక రోజు జీతం రు. 191 లు విరాళంగా యిచ్చారు. ఇంతవరకు వసూలయిన మొత్తం రు. 8332 లు రక్షణ నిధికి సబ్‌కలెక్టరు పంపారు.

అక్కుపల్లి

శ్రీకాకుళం జిల్లా అక్కుపల్లి పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు రక్షణ నిధికి రు.420 లు విరాళంగా యిచ్చారు.

భీమవరం

భీమవరంలో షాపుల, పంక్షన్లలో పని చేసే గుమాస్తాలు రక్షణ నిధికి రెండు వేల రూపాయలు విరాళం గా యిచ్చారు.

ఉనికిలి

కృష్ణాజిల్లా మండవల్లి పంచాయితీ సమితి ఉనికిలి గ్రామ అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల రక్షణ నిధికి రు. 51—57 లు విరాళంగా యిచ్చారు.

వెల్లటూరు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా వెల్లటూరు గ్రామ పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఒక రోజు వేతనం రు. 200లు రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు. విద్యార్థులమండి వసూలయిన రు. 130—10 రక్షణ నిధికి పంపారు.

వల్లభాపురం

గుంటూరు జిల్లా వల్లభాపురం పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశ రక్షణ నిధికి రు. 565 లు విరాళంగా యిచ్చారు.

మోపర్రు

తెనాలి తాలూకా మోపర్రు ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది రక్షణ నిధికి రు. 160 లు విరాళంగా యిచ్చారు.

పెనుమల్లి

కృష్ణాజిల్లా పెనుమల్లి గ్రామ పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల రక్షణ నిధికి రు. 211 లు విరాళంగా యిచ్చారు

శ్రీ నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు వితరణ

విజయవాడ, ఫిబ్రవరి 4: విజయవాడ వాస్తవ్యులు న్యూస్ ఏజెంట్సు ఎడ్వర్‌టైజింగ్ కన్సల్టెంట్సు, కాంట్రాక్టు జీలర్సు అయిన శ్రీ నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు నిన్న హైదరాబాద్ రాజభవన్‌లో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి స్వయంగా వెయ్యినొక్క రూపాయలు డ్రాఫ్టు జాతీయ రక్షణ నిధికి అందజేశారు.

స్వర్గీయ ఉపాధ్యాయ వస్తువులు దొంగిలించిన వ్యక్తి

నాలుగేళ్ల కఠినశిక్ష ఖాయం

అలాబాద్, ఫిబ్రవరి 4: జననంఘం నాయకుడు స్వర్గీయ దీన్‌దయాల్ ఉపాధ్యాయకు చెందిన కొన్ని వస్తువులను అపహరించినందుకు వారణాసికి చెందిన భారత్‌లాల్ అనే యువకునకు, వారణాసి స్పెషల్ జడ్జి విధించిన నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షను అలాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగ్‌మోహన్‌లాల్ సినా నిన్న ఖాయపరచారు.

స్వర్గీయ ఉపాధ్యాయకు చెందిన వస్తువులను అపహరించింది, అప్పీ దరఖాస్తు పెట్టుకున్న భారత్‌లాల్ యేనని అనడంలో ఎలాంటి సందేహంలేదని అందువల్ల శిక్షాస్మృతి 379 వ సెక్షన్ క్రింద అతనికి శిక్ష విధించడం సవ్యమేనని న్యాయమూర్తి అన్నారు.

1968 ఫిబ్రవరి 11 వ తేదీ తెల్లవారు జామున స్వర్గీయ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శవం మొగల్ సరాయ్ రైల్వే యార్డులో కనిపించింది. ఈ సందర్భంలో భారత లాల్‌పైన, రామ్ అవద్ అనే మరో వ్యక్తి పైన హత్య, దొంగతనం నేరాలు జరిగాయి.

భద్రాచలం సమీపంలో గుర్తుతెలియని శవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఒక గుర్తుతెలియని మానవ మృత కలేబరాన్ని శవ పరీక్ష నిమిత్తం మంగళవారంనాడు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకుని వచ్చారు.

దుమ్ముగూడెం రోడ్డుపై భద్రాచలంకి 4 మైళ్ల దూరంలో రోడ్డు ప్రక్కగా ఈ మృతకలేబరం పడవేయబడి వుండడం కనుగొనబడిందని తెలుస్తున్నది.

భద్రాచలంకి 13 మైళ్ల దూరంలో తోట పల్లి సమీపాన గత నెలలో రెండు కలేబరాలు కనిపించినట్లు తెలుస్తున్నది.

ఎక్కడో కొందరు వ్యక్తులు హత్య కావించబడి, గుర్తు పట్టటానికి వీలులేకుండా తీసుకొనివచ్చి మృత కలేబరాలను భద్రాచలం వద్ద పడవేసిపోయి వుంటారని భావించబడుతున్నది.

కలకత్తా, ఫిబ్రవరి 4: పుష్పక్ విమానం ఒకటి నేడు లెంపిడ్‌పూరువద్ద బలంతంగా దిగినట్లు యిచ్చుటకు అందిన వార్తలవలన తెలుస్తున్నది. విమానంలోగల ఒక పైలట్‌కు మటుకు గాయాలు తగులలేదు. విమానం దెబ్బతిన్నది.

దేశ భద్రతకు "లేక" శాంతి రక్షణకు

భంగకర చర్యల నిరోధానికి నిర్బంధపు ఉత్తర్వు సక్రమమే

అట్టి ఉత్తర్వులో అస్పష్టత ఏమీ లేదని సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: దేశభద్రతకులేక దేశంలో శాంతి రాపాడుటకు భంగకరంగా వ్యవహరించకుండా నిరోధించేందుకు, ఒక వ్యక్తిని నుండమనగానే నిర్బంధించటానికి జారీ చేసే ఉత్తర్వు (నేర నిరోధ నిర్బంధ ఉత్తర్వు) చెల్లుతుందనీ, అందులో అది చెల్లటానికి వీలు లేని అస్పష్టత, సందేహార్థం ఏమీ లేదనీ, సుప్రీంకోర్టు నిన్న 2—1 మెజారిటీతీర్పులో పేర్కొన్నది.

ఆ విధంగా పశ్చిమ బెంగాల్ (వివక్షాపూర్వక నేరాలు నిరోధం) చట్టం, 1970 క్రింద ఫిలోజాఫరూకీ పైన, మరో నుగ్గురి పైన జారీ చేయబడిన డీటెన్షన్ ఉత్తర్వులను కోర్టు సక్రమమేనని ప్రకటించింది. వారు దాడులు చేసిన పోలీసుకార్పొరేట్ పిటిషన్‌లను కొట్టివేసింది.

మెజారిటీ తీర్పును, న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్. ఖన్నా, న్యాయమూర్తి శ్రీ కె. కె. మాథ్యూ ఇచ్చారు.

శాంతి నిర్వహణకు భంగకరమైన చర్యలు, దేశభద్రతకు భంగకరమైన చర్యలు అనే విషయాలను, చట్టంలో నిర్వచించలేదనీ, ఆ రెండిటి మధ్యలో లేక అనే మాట చేర్చి కలిపి వాడబడినదనీ, అందువలన, డీటెన్షను ఉత్తర్వులో, ఆ మాటను (లేక అనే మాటను) వాడటం వలన ఉత్తర్వులకు భంగం ఏమీ కలగదనీ దానివలన ఉత్తర్వును కొట్టివేయటం సక్రమం కాదనీ, తమ మెజారిటీ తీర్పులో న్యాయమూర్తులు శ్రీ హెచ్. ఆర్. ఖన్నా, శ్రీ కె. కె. మాథ్యూ అన్నారు.

తమ వ్యతిరేకపు తీర్పులో న్యాయమూర్తి శ్రీ జె. ఎమ్. షెలాట్, పిటిషనర్ల తరపు వాదాన్ని తాము అంగీకరిస్తున్నామని అన్నారు.

మరియు అనే మాట బదులు లేక అని వాడటం వలన ఉత్తర్వు జారీ చేసిన అధికారికి, ఏ వీరం నిరోధించుటకు తాము ఆ ఉత్తర్వు జారీ చేస్తున్నదీ. స్పష్టపడినట్లు గోచరించదని, న్యాయమూర్తి శ్రీ షెలాట్ అన్నారు.

ఈ రిట్‌ను విచారించిన బెంచికి ఆయన అధ్యక్షత వహించారు.